# అభివృద్ధే మా లక్ష్యం



మెయిన్‌లో...


# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

శనివారం | 04 జులై, 2026 | పేజీలు :08


# పక్కా ఇండ్లు నిర్మించటమే ప్రభుత్వ లక్ష్యం

**ప్రజాపక్షం/ సిద్దిపేట :** జిల్లాలో రైతులకు యూరియా సరాఫరాలో ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండ పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట కార్మిక ఉపాధి కల్పన శాఖ, జిల్లా ఇంచార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తున్న సన్నబియ్యం సాగుపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. శుక్రవారం ఐడిఓసి సమావేశ మందిరంలో నిర్వహించినడిడిఆర్‌సి సమావేశంలో ఎంపి రఘునందన్‌రావు, ఎమ్మెల్యేలు హరీష్‌రావు, కొత్త ప్రభాకర్‌రెడ్డి. ఎమ్మెల్సీలు యాదవరెడ్డి.దేశపతి శ్రీనివాస్. మల్క కొమురమయ్య,అంజిరెడ్డి, జిల్లా కలెక్టర్ హైమావతి, జిల్లా అధికారులతో ఆరుగంటల పాటు జిల్లా అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షించారు. మంత్రి వివేక్‌వెంకట స్వామి మాట్లాడుతూ జిల్లాలో అదనంగా 36శాతం వరి ధాన్యం ప్రోక్యూర్మెంట్ పూర్తవటం వల్ల జిల్లా యంత్రాగాన్ని ప్రత్యేకంగా అభినందించారు. జిల్లాలో యూరియా నిల్వలు సమృద్ధిగా యున్నాయని రైతులను ఎవ్వర్ని ఇబ్బందులకు గురిచేయవద్దన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 6351 మెట్రిక్ టన్నుల సన్నబియ్యం కొనుగోలు చేయటం జరిగిందని. ఆయిల్ ఫామ్ విస్తరణకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని, రైతులకు అవసరమకు అవగాహన కల్పించాలన్నారు. వ్యవసాయ అవసరాలకు అంతరాయం లేకుండ నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని, వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు పెండింగ్‌లేకుండ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాష్టంలో పెంకుటిల్లు లేకుండ పక్కా ఇళ్లు ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించేందుకు ప్రత్యేకచర్యలు తీసుకోవాలని సూచించారు. బస్తి దవఖాన. పిహెచ్‌సి సెంటర్‌లో వైద్యుల కొరత ఉంటే వెంటనే నియామక ప్రక్రియ చేపట్టి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. టామ్ కామ్ సంస్థ ద్వారా నిరుద్యోగులకు విదేశాల్లో ఉద్యోగాలు కల్పించేలా ఆయా దేశాల స్థానిక భాషలపై శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.



### జిల్లాలో యూరియా పక్కదారి పట్టకుండ చర్యలు చేపట్టాలి: మాజీ మంత్రి హరీష్‌రావు

జిల్లాలో యూరికా పక్కదారి పట్టకుండ చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి హరీష్‌రావు అన్నారు. జిల్లాలో యూరియా ఆప్ ఎప్పుడు ఓపెన్ అవుతుందో.. ఎప్పుడు క్లోజ్ అవుతుందని తెలియని పరిస్థితి నెలకొందని. రైతులకు సరిపడు యూరియాను అందించేందుకు అవసరమగు అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. వడగండ్ల వా నతో నష్టపోయిన రైతులకు పరిహారం అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జనుము, జిలుగు విత్తనాల కొరత లేకుండ చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో సీసేక్షన్‌ల సంఖ్య తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని, నిబంధనలు ఉల్లఘించే ఆసుపత్రులపై చర్యలు తీసుకోవాలన్నారు. సిద్దిపేట సిరిసిల్లా వెళ్లే రైల్వేలైన్ మధ్యలో మూడు కెనేళ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలన్నారు.

### జిల్లాలో 5.17 లక్షల ఎకరాల యూరియా నిల్వండేలా చర్యలు చేపట్టాలి ఎంపి రఘునందన్‌రావు

జిల్లాలో 5.17 లక్షల ఎకరాలకు సరిపడు యూరియా నిల్వలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.రైతులకు ప్రత్యామ్యాయ పంటల సాగుపై అవగాహన కల్పించాలన్నారు. డ్రోన్ల ద్వారా ఎరువుల వినియోగాన్ని ప్రోత్సహించాలన్నారు. మల్లన్నసాగర్ నిర్వాసితులకు పెండింగ్ పరిహారం త్వరగా అందించాలని కోరారు. సోలార్ పంపుసెట్లు ఏర్పాటు, ప్రభుత్వ పథకాల అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. దుబ్బాకలో ఫైర్‌స్టేషన్ ఏర్పాటుకు స్థలాన్ని కేటాయించాలన్నారు. జిల్లా కలెక్టర్ హైమావతి మాట్లాడుతూ జిల్లాలో యూరియా సరఫరా సమృద్ధిగా ఉందని, జిల్లాకు 45వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా, జిల్లాలో 10వేల మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ ఉందన్నారు. అక్రమాలకు పాల్పడేవారిపై ఇప్పటికే చట్టరిత్యా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎమ్మెల్సీ మల్క కొమురయ్య మాట్లాడుతూ వ్యవసాయపంపు సెట్లకు సోలార్ పథకాన్ని ఉపయోగించుకోవాలన్నారు. డిఈఓ ప్రభుత్వ పాఠశాలలను పర్యావేక్షించాలన్నారు. దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ సన్నబియ్యం సాగుపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలన్నారు. కెనాల్ ప్రాంతాల్లో విద్యుత్ స్థంబాలు, వైర్ల సమస్యలను పరిష్కరించి అసంపూర్తిగా రహదారి పనులను పూర్తి చేయాలని కోరారు. ఎమ్మెల్సీ అంజిరెడ్డి మాట్లాడుతూ రైతులకు కిసాన్ క్రెడిట్ కార్డుల పంపిణి వేగవంతం చేయాలన్నారు.ప్రభుత్వ పాఠశాల్లో విద్యార్తుల సంఖ్యను పెంచాలని, జనరిక్ మందుల షాపులను విస్తరించాలన్నారు. సమీక్ష సమావేశంలో వివిధ శాఖల అధికారులు తప్పుడు లెక్కలతోని వేదిక అందించటంపై మంత్రి వివేక్‌వెంకటస్వామి, మాజీ మంత్రి హరీష్‌రావు, ఎంపి రఘునందన్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారుల తీరుపై ఆసహనం వ్యక్తం చేసి పద్ధతి మార్చుకోకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు.ఎమ్మెల్సీలు దేశపతి శ్రీనివాస్. వంటేరు యాదవరెడ్డి, అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించాలి



### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**ప్రజాపక్షం/ వరంగల్ :** ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల్లో వైద్యులు, వైద్య సిబ్బంది సమయపాలన పాటిస్తూ వైద్యసేవలు అందించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం వరంగల్‌లోని కాన్ఫరెన్స్‌హాల్‌లో వైద్య ఆరోగ్యశాఖ జాతీయ కార్యక్రమాలపై ఆరోగ్య కేంద్రాల భవన నిర్మాణ పనుల స్థిత, పురోగతిపైన జిల్లా వైద్యాధికారి, ఫ్రోగ్రాం అధికారులు, మెడికల్ అధికారులు, ఎంఎల్‌హెచ్‌పిలు, ఇతర సంబధిత ఇంజనీరింగ్ శాఖ అధికారులు, సిబ్బందితో సమీక్ష సమావేశం జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ సత్య శారద మాట్లాడుతూ టిబి ముక్త్ భారత్ కార్యక్రమమును మెరుగు పరుచుటకొనుటకు ప్రణాళికను సిద్ధం చేయాలన్నారు. అన్ని హెచ్‌ఐవి కేసులు, మధుమేహం, రక్తపోటు, క్షయ సోకిన కాంటాక్ట్స్, ఇతర వాల్నేరబుల్ వారికి తెమడ పరీక్షలు, ఎక్స్‌రే టెస్టులు చేయాలన్నారు. హెచ్‌ఐవి టెస్ట్ లు ఇంటెన్సివ్‌గా చేయాలి అని సంబంధిత శాఖకు సూచించారు. ల్యాబ్ టెక్నీషియన్, ఏఎన్‌ఎమ్, ఆశలను జిల్లా స్థాయి సమీక్ష చేయుటకు ప్రోగ్రాం అధికారులను డెసిగ్నేట్ చేయాలన్నారు. వైద్యులు, సిబ్బంది సమయ పాలన పాటించాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అవసరమైన మెడిసిన్‌ను మాత్రమే ఇండెంట్ చేయాలని అన్నారు. అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపైన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, ప్రోగ్రాం అధికారులు క్రమంగా సమీక్ష నిర్వహిస్తూ, మానిటరింగ్ చేయాలన్నారు. ఆరోగ్య కేంద్రాల భవన నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలని సంబంధిత ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి డిఎంఎచ్ఓ డాక్టర్ ప్రకాష్, టిఎస్‌ఎంఐడి ఈఈ ప్రసాద్, ఫ్రోగ్రాం అధికారులు డాక్టర్ రాజమౌళి, డాక్టర్ ఇక్తాదార్ అహ్మద్, డాక్టర్ సజిదా, డాక్టర్‌అరుణ్ జోషి, డిపిఎం స్వప్న మాధురి, డిఎంఓ రజిని, పట్టణ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంల, బస్తీ దవాఖానల వైద్య అధికారులు, ఎంఎల్‌హెచ్‌పిలు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా భూ సర్వే నిర్వహించాలి

### ప్రజల సహకారంతో సర్వే పూర్తి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు





**ప్రజాపక్షం/భూపాలపల్లి/రేగొండ :**అర్హులైన రైతులకు అన్యాయం జరగకుండా పారదర్శకంగా భూ సర్వే నిర్వహించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. భూపాలపల్లి నియోజకవర్గం లోని రేగొండ మండలం లింగాల గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ భూ సర్వే అవగాహన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రేగొండ మండలంలో మొట్టమొదటగా ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ లింగాల గ్రామంలోనే జరిగిందని, ఇప్పుడు భూ సర్వే కార్యక్రమానికి కూడా లింగాలనే ఎంపిక చేయడం సంతోషకరమని అన్నారు. ప్రజల సహకారంతోనే భూ సర్వే ను విజయవంతంగా పూర్తి చేయాలని అన్నారు. ఈ గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. భూ సర్వే కార్యక్రమంలో గ్రామ ప్రజలు పూర్తిస్థాయిలో సహకరించాలని, ఏవైనా సమస్యలు లేదా సందేహాలు ఉంటే సంబంధిత రెవెన్యూ అధికారులు, సర్పంచ్ దృష్టికి తీసుకువచ్చి సర్వేను పారదర్శకంగా, విజయవంతంగా పూర్తి చేసుకోవాలని సూచించారు.అలాగే భూపాలపల్లి నియోజకవర్గంలోని రేగొండ మండలంలో ఉన్న కొడవటంచ గ్రామ దేవాలయాన్ని మరో యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం తరహాలో అభివృద్ధి చేసే దిశగా చర్యలు చేపడుతున్నామని ఎమ్మెల్యే వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సురేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ కిష్టయ్య, ఎంపీడీవో, రెవెన్యూ అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎన్నికల హామీలను వెంటనే అమలు చేయాలి

### ప్రభుత్వ వైఫల్యాలపై ధ్వజమెత్తిన మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, కేవలం అసత్య ప్రచారాలతో మాయ మాటలతో కాలయాపన చేస్తోందని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రం లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే రమణారెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 2 సంవత్సరాల 7 నెలలు గడుస్తున్నా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. ఇంతకాలం గడిచిన ముఖ్యమంత్రి ప్రవర్తనలో మార్పు రాలేదని, ఎన్నికల వాగ్దానాలను తుంగలో తొక్కారని మండిపడ్డారు. రూ. 4,000 వృద్ధాప్య పెన్షన్, రూ. 15,000 రైతుబంధు, మహిళలకు రూ. 2,500 ఆర్థిక సాయం వంటి హామీలు ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. ఫీజ్ రీయింబర్స్‌మెంట్ అందక విద్యార్థులు, యాప్‌ల నిబంధనలతో యూరియా కోసం రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.స్థానిక సమస్యలపై స్పందిస్తూ, భూపాలపల్లి జిల్లా ఆసుపత్రి కనీస పారిశుధ్యం, నీరు, డాక్టర్ల పర్యవేక్షణ లేక ఏజెంట్ల అడ్డాగా మారిందని విమర్శించారు. గత రెండేళ్ల డెలివరీలు, ఓపీ గణాంకాలను కలెక్టర్ బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. తాము ప్రతిపాదించిన బైపాస్ రోడ్డు పనులను నిర్లక్ష్యం చేయడం వల్లే డిటిసి వెంకన్న లాంటి ఉన్నతాధికారి రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారని చెప్పారు. తాడిచర్ల మైనింగ్ నుండి జెన్కో వరకు కన్వేయర్ బెల్ట్ పనులను పూర్తి చేయకుండా రోడ్డు రవాణా దోపిడీకి తెరలేపారని, జెన్కో మెయింటెనెన్స్‌ను ప్రైవేట్ పరంచేసి ఆర్థిక ప్రయోజనాలు పొందడానికే ప్రభుత్వం చూస్తోందని విమర్శించారు. జిల్లా నుండి ఇసుక బొగ్గు రవాణా మినరల్స్ తరలిపోతున్న డిఎంఎఫ్ టి నిధులు మాత్రం రెండు సంవత్సరాలుగా రావడం లేదని, డి ఎం ఎఫ్ టి నిధులు ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారని ఆరోపించారు. స్థానిక ఎమ్మెల్యే ఎందుకు అడగడం లేదని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా మారిందని, గత ప్రభుత్వంలో మంజూర్ నగర్ లో నిర్మాణం చేపట్టి ఆగిన వెజిటేబుల్ మార్కెట్ ను సైతం ఇతర ప్రయోజనాలకు వాడడం జరుగుతుందని చెప్పడం సరైనది కాదన్నారు. ప్రభుత్వాలు మారిన ప్రజలకు అవసరపడే పనులను కొనసాగించాలని కోరారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి తన భాష మార్చుకుని, ప్రజలను మభ్యపెట్టడం మానేసి హామీలను నెరవేర్చకపోతే ప్రజలు తరిమికొట్టే రోజులు దగ్గర లోనే ఉన్నాయని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో టిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్, కౌన్సిలర్ గండ్ర హరీష్ రెడ్డి, టిఆర్ఎస్ జిల్లా నాయకులు మందల రవీందర్ రెడ్డి, 11వ వార్డు కౌన్సిలర్ వేషాల రాజు, మాజీ కౌన్సిలర్లు జక్కం రవి, నూనె రాజు, ముంజపల్లి మురళి, టిఆర్ఎస్ యూత్ నాయకులు సింగనవేని చిరంజీవి, భాగ్యలక్ష్మి స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## రైతు భరోసా నిధుల విడుదలపై కృతజ్ఞతలు

**ప్రజాపక్షం/మహదేవపూర్;**రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుందని రైతులకు పంట పెట్టుబడి సహాయంగా రైతు భరోసా నిధుల విడుదల చేయడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఉప సర్పంచ్ తుంగల శ్రీజ సంతోష్ శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు.అన్నదాతలకు అండగా నిలుస్తూ వానాకాల సీజన్‌కు ముందుగానే రైతు భరోసా సహాయాన్ని విడుదల చేసి నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేయడం అభినందనీయమని తెలిపారు.నియోజకవర్గానికి అత్యధిక నిధులు తెస్తూ రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని తెలిపారు.

## వెంకటేశ్వర్లును సన్మానించిన తెలంగాణ అంబేద్కర్ సంఘం

**ప్రజాపక్షం/మంగపేట:**మంగపేట మండల అధ్యక్షుడు యెంపెల్లి వీరాస్వామి ప్రధాన కార్యదర్శి బోడ రామచంద్రం ఆధ్వర్యంలో నూతనంగా కాంగ్రెస్ పార్టీ మంగపేట మండలం అధ్యక్షులు గా నియామకం అయినా చెట్టుపెల్లి వెంకటేశ్వర్లుని శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా అంబేద్కర్ సంఘం మంగపేట మండల వ్యవస్థపకులు పగిడిపల్లి వెంకటేశ్వర్లు గంగెర్ల రాజారత్నం పళ్ళికొండ యాదగిరి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీకీ దళితులకు తల్లి బిడ్డలకు ఉన్న విడదీయారని అనుబంధం ఉందని, కాంగ్రెస్ పార్టీకి అతిపెద్ద ఓటు బ్యాంక్ గా ఉన్న దళితులకు కాంగ్రెస్ పార్టీ చరిత్రలో 1952 నుండి ఇప్పటి వరకు 79 సంవత్సరాల కు మొట్ట మొదటి సారిగా మంగపేట మండల అధ్యక్షులుగా ఉన్నత చదువు చదువుకున్న మృదు స్వభావి, మేధావి చెట్టుపెల్లి వెంకటేశ్వర్లు కి కాంగ్రెస్ పార్టీ మంగపేట మండల అధ్యక్షులు గా నియమించడం వల్ల మండలంలోని దళిత, ప్రజా సంఘాలు అన్ని వర్గాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం డివిజన్ నాయకులు మొద్దుగు బాబు,మంగపేట మండల నాయకులు ముత్యాలు భానుచందర్, దాసరిక ఎల్లన్న, బసరికాని హరికృష్ణ, బుర్గుల సతీష్, రవి, మైప లాలయ్య, శశి యెంపెల్లి మల్లేష్, కమలాపురం గ్రామ అధ్యక్షులు దాసరి బుజ్జి, గులగాట్టు విజయారావు, బోర్ నర్సాపూర్ గ్రామం అధ్యక్షులు నర్సయ్య, తిమ్మంపేట గ్రామం అధ్యక్షులు , ప్రధాన కార్యదర్శి బోడ శివయ్య పాల్గొన్నారు.

## తెలంగాణ హైకోర్టు న్యాయవాది భూక్యశ్రీనివాస్‌కు అరుదైన గౌరవం




**ప్రజాపక్షం/మరిపెడ:**మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం దంటకుంట తండకు చెందిన తెలంగాణ హైకోర్టు న్యాయవాది భూక్యా శ్రీనివాస్ నాయక్‌కు అరుదైన గౌరవం దక్కింది.భారత సుప్రీమ్ కోర్టు న్యాయమూర్తి జస్టిస్ సరస వెంకటనారాయణ భట్టి చేతుల మీదుగా ఆయన పుస్తకాన్ని అందుకున్నారు.ఈ కార్యక్రమం తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేష్ కుమార్ సమక్షంలో నిర్వహించబడింది.ఈ సందర్భంగా భుక్య శ్రీనివాస్ నాయక్ మట్లడుతూ దేశ అత్యున్నత న్యాయస్థానానికి చెందిన న్యాయమూర్తి చేతుల మీదుగా పుస్తకం అందుకోవడం తన జీవితంలో చిరస్మరణీయ ఘట్టమని అన్నారు.తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి సమక్షంలో ఈ అవకాశం లభించడం తనకు మరింత గౌరవంగా భావిస్తున్నట్లు తెలిపారు.ఈ అపూర్వమైన అవకాశాన్ని కల్పించిన తెలంగాణ హైకోర్టు అడ్వకేట్స్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులకు ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.అలాగే ఈ అవకాశాన్ని కల్పించడంలో సహకరించిన సీనియర్ అడ్వకేట్స్ శ్రవణ్,దివాకర్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు భూక్య శ్రీనివాస్ నాయక్ ను అభినందిస్తూ,ఆయనకు లభించిన ఈ గౌరవం యువ న్యాయవాదులకు స్ఫూర్తిదాయకం అని పేర్కొన్నారు.

## భూసేకరణ అమలులో వేగం పెంచాలి

### ఆర్ అండ్ ఆర్ కమిషనర్ శివ కుమార్ నాయుడు



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** భూసేకరణ, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీల అమలులో వేగం పెంచాలని ఆర్ అండ్ ఆర్ కమిషనర్ శివ కుమార్ నాయుడు తెలిపారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు, జెన్కో, సింగరేణి సంస్థలకు జరుగుతున్న భూసేకరణ ప్రక్రియపై జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి రెవెన్యూ, సర్వే, సింగరేణి, జెన్కో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భూ సేకరణ అంశంపై పిఎన్, పిడి, అవార్డు తదితర ప్రక్రియను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజా సంక్షేమ దృష్ట్యా ప్రభుత్వం చేపట్టే ప్రాజెక్టులకు భూ సేకరణ ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు, నిర్వాసితులకు అందించాల్సిన పునరావాస, పునర్నిర్మాణ ప్యాకేజీలను సకాలంలో అందించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నిర్వాసితులకు అందాల్సిన ప్యాకేజీలను అలస్యం లేకుండా, నిబంధనల ప్రకారం పూర్తి పారదర్శకతతో అందించాలన్నారు. భూసేకరణ ప్రక్రియలో ఎలాంటి ఆటంకాలు లేకుండా చర్యలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రభుత్వం ఈ అంశాలకు ఇస్తున్న ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని, భూసేకరణకు సంబంధించిన అభ్యంతరాలు, ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. సంబంధిత శాఖల మధ్య సమన్వయం పెంపొందిస్తూ పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ జిల్లాలో అమలవుతున్న వివిధ ప్రాజెక్టులకు అవసరమైన భూ సేకరణ, ఆర్అండ్ఆర్ ప్యాకేజీలో ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎటువంటి ఫిర్యాదులకు తావులేకుండా అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని, సమస్యలు తలెత్తిన వెంటనే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. భూ సేకరణ పూర్తి అయితే తక్షణమే ఇరిగేషన్ శాఖకు భూములను అప్పగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో భూపాలపల్లి, కాటారం ఆర్డీఓలు హరికృష్ణ, రవీందర్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడీ కుసుమ కుమారి, జెన్కో సీఈ శ్రీ ప్రకాష్, సింగరేణి జీఎం రాజేశ్వర్ రెడ్డి, అన్ని మండలాల తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## జఫర్‌గడ్ ఎంఇఓగా మంగు జయప్రకాశ్

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** మండల విద్యాధికారిగా మడలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హిమ్మత్ నగర్ గెజిటెడ్ హెచ్ఎం మంగు జయప్రకాశ్ నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాధికారి సందీప్ కుమార్ ఝా గురువారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేశారు. శుక్రవారం స్థానిక మండల వనరుల కేంద్రంలో ఎంఈవో కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఆయన మాట్లాడుతూ మండలంలోని విద్యాభివృద్ధికి, పాఠశాలల పురోగతికి, ఉపాధ్యాయుల సంక్షేమానికి తన శక్తి మేరకు కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక ఉన్నత పాఠశాల జీహెచ్ఎం పద్మ, ఎంఐఎస్ కో ఆర్డినేటర్ శివ, కంప్యూటర్ ఆపరేటర్ రాజ్ కుమార్, సీఆర్పీలు స్వామి, తదితరులు ఆయనకు పుష్పగుచ్ఛాలు, శాలువాలతో సత్కరించడం జరిగింది.

## ములుగు జిల్లా కలెక్టర్‌కు సన్మానం

**ప్రజాపక్షం/మంగపేట :** ములుగు జిల్లా నూతన కలెక్టర్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఖోర్పడే హేమంత్ సహదేవరావు ని శుక్రవారం ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాసిరెడ్డి సాంబశివరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సుగంధ ద్రవ్యాలతో కూడిన స్పైస్ బుక్ ను సాంబశివరెడ్డి కలెక్టర్ కు బహూకరించారు. ఈ సందర్భంగా ములుగు జిల్లాలో సాగవుతున్న మిర్చి, మార్కెట్ ఒడుదుడుకులు, రైతుల సమస్యలు ప్రభుత్వం అందిస్తున్న పథకాలు తదితర అంశాలపై కలెక్టర్ తో చర్చించినట్లు సాంబశివరెడ్డి తెలిపారు.

## బోన్ క్యాన్సర్ బాధితుడికి పరామర్శ

**ప్రజాపక్షం/మరిపెడ:**మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటి 3వ వార్డు కు చెందిన గుగులోతు వీరేందర్ కుమరుడు గుగులోతు పార్థు,గత కొన్ని రోజులుగా బోన్ క్యాన్సర్ తో బాధపడుతున్నా క్రమంలో సమచారం తెలుసుకున్నా సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఎండి అబ్దుల్ రషీద్ శుక్రవారం పార్థు ఇంటికి వెళ్ళి ఆయనను పరామర్శించారు.ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకోని భరోస కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మట్లడుతు,పార్థు ఆరోగ్య పరిస్థితి భాగలేదని కుటుంబ ఆర్థిక పరిస్థితి అత్యంత దయనియంగా ఉందని,చికిత్స ఖర్చులను భరించలేరని,దాతలు ప్రజాప్రతినిధులు,స్వచ్ఛంద సంస్థలు సేవాభావం కలిగిన ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి మనవత్వంతో తమ వంతు ఆర్థిక సహకారం అందించాలని కోరారు.సహాయం అందించాలనుకోనే వారు 9949610684 నెంబర్‌కు నేరుగా పోన్ పే,గుగుల్ పే ద్వారా సహాయం అందించాలనీ కోరారు.దాతలు అందించే చిరు సహాయం కూడ ఒక యువకుడి జీవితంలో కొత్త ఆశ నింపుతుందని అన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎర్రబెల్లి ఉషా

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** మండలంలోని కోలుకొండ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు బాషంపెల్లి కృష్ణమూర్తి, యాదమ్మ దంపతుల తృతీయ కుమారుడు మహేష్ సంధ్యారాణి వివాహ మహోత్సవ కార్యక్రమానికి ఎర్రబెల్లి ట్రస్ట్ చైర్‌పర్సన్ ఎర్రబెల్లి ఉషా దయాకర్‌రావు హాజరై నూతన వధూవరులను ఉషా దయాకర్‌రావు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన నాయకులు కోతి ప్రవీణ్ గౌడ్, కామారెడ్డి గూడెం సర్పంచ్ చింత రవి, జిల్లా నాయకులు సుందర్, మండల నాయకులు సోమ నర్సయ్య, సీనియర్ నాయకులు రాంమూర్తి, కొమురెల్లి, రమేష్, రాజు, కుటుంబ సభ్యులు మధు, కిషోర్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

## కల్లుగీత కార్మికులకు కాటమయ్య రక్ష కిట్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** రాష్ట్రంలో కల్లుగీత కార్మికుల (గౌడ సోదరుల) రక్షణ కోసం ఉద్దేశించిన కాటమయ్య రక్ష కిట్లను వివిధ జిల్లాలలో ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు పంపిణీ చేశారు. దీనిలో భాగంగానే పాలకుర్తి మండల కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి మండల గీత కార్మికులకు కాటమయ్య రక్ష కిట్లను దేవరుప్పుల గ్రామ సర్పంచ్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్ సమక్షంలో అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు అనిల్ కుమార్, సొసైటి అధ్యక్షుడు యాదయ్య, లబ్ధిదారులు పాపయ్య, రాములు, రాజు, మహేష్, సతీష్, మహేందర్, దర్గయ్య, కిష్టయ్య, మహేందర్, పాల్గొన్నారు.

# పారదర్శకంగా 'సర్' ప్రక్రియ

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** పారదర్శకంగా ఎస్ఐఆర్ ప్రక్రియను నిర్వహించాలని సీఈవో కార్యాలయ ప్రత్యేక ప్రతినిధి బృందం ప్రతినిధి పద్మావతి అన్నారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి, తెలంగాణ కార్యాలయం నుంచి వచ్చిన ప్రత్యేక బృందం శుక్రవారం జిల్లాలో ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (సర్) ప్రక్రియ అమలును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్‌జీడీసీ పద్మావతి నేతృత్వంలోని ప్రత్యేక బృందం జనగామ పట్టణంలోని పోలింగ్ స్టేషన్ నంబర్లు 254, 259, 270 పరిధితోపాటు ఘనపూర్ మండలంలోని పోలింగ్ స్టేషన్ నంబర్లు 111, 116 పరిధిలో జరుగుతున్న ఎన్యుమరేషన్ పారాల పంపిణీ, ఇంటింటి సర్వే, బీఎల్‌వోలు నిర్వహిస్తున్న విధులు, ఓటర్లకు అందిస్తున్న అవగాహనను పర్యవేక్షించారు. భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలు, నిబంధనలక అనుగుణంగా పారదర్శకంగా నిర్వహించాలని బృందం ప్రతినిధులు సూచించారు. బీఎల్‌వో యాప్‌ను సమర్థవంతంగా వినియోగిస్తూ క్షేత్రస్థాయి సమాచారాన్ని ఎప్పటికపుడు నమోదుచేయాలని, ఎన్నికల సంఘం నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలన్నారు. ఈ పరిశీలనలో ఈఆర్‌వో, ఆర్డీవో గోపిరాం, ఏఈఆర్‌ఓ, తహశీల్దార్ మహిపాల్ రెడ్డి, ఘనపూర్ ఈఆర్‌వో, ఆర్డీవో కిరణ్ ప్రకాశ్, ఏఈఆర్‌వో స్వప్న, తదితరులు పాల్గొన్నారు.

# కొడకండ్ల కాంగ్రెస్‌కు మళ్లీ సురేష్ నాయక్ సారథ్యం



**ప్రజాపక్షం/కొడకండ్ల:** మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా సురేష్ నాయక్ మరోసారి బాధ్యతలు చేపట్టడం పార్టీ శ్రేణులలో నూతన ఉత్సాహాన్ని నింపింది. పార్టీ అధిష్టానం, పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి నాయకత్వంలో జరిగిన ఎంపికపై మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సురేష్ నాయక్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పాలకుర్తి క్యాంపు కార్యాలయానికి చేరుకుని ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. తనపై మరోసారి విశ్వాసం ఉంచి మండల పార్టీ అధ్యక్ష బాధ్యతలు అప్పగించినందుకు పార్టీ అధిష్టానానికి, ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సురేష్ నాయక్ గత పదవీకాలంలో మండలంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడంలో విశేష కృషి చేశారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ అనుకూల ఫలితాలు సాధించడంలో ఆయన నాయకత్వం కీలకమైందన్నారు. అదే అంకితభావంతో రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ విజయానికి కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సురేష్ నాయక్‌ను శాలువాతో సన్మానించి అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సురేష్ నాయక్‌కు శుభాకాంక్షలు తెలుపుతూ ఆయన నాయకత్వంలో కొడకండ్ల మండలంలో కాంగ్రెస్ మరింత బలోపేతం అవుతుందనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. క్యాంపు కార్యాలయం కాంగ్రెస్ కార్యకర్తల సమూహంతో కోలాహలంగా మారింది. కార్యకర్తలు మిఠాయిలు పంచుకుని సంబరాలు జరుపుకున్నారు.

# విరసం ఆవిర్భావ సభ

**ప్రజాపక్షం/జనగామ :**'దేశంలో ప్రజా ఉద్యమాలపై అమలువుతున్న ఫాసిస్టు నిర్బంధం, అణిచివేతకు వ్యతిరేకంగా సాహిత్య, సాంస్కృతిక రంగాల్లో పోరాటం సాగింపు నేపథ్యంలో ఈ నెల 5వ తేదీన హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వయించనున్న విప్లవ రచయిత సంఘం (విరసం) ఆవిర్భావ సభను నిర్వయిస్తున్న నేపథ్యంలో విజయవంతం చేయాలని విరసం వరంగల్ జిల్లా కన్వీనర్ కోడం కుమారస్వామి పిలుపునిచ్చారు. శుక్రవారం జనగామలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 5వ తేదీన ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5.30 గంటల వరకు జరిగే ఆవిర్భావ సభలో 'భారతదేశంలో ఫాసిజం ప్రత్యేకతలు' అనే అంశంపై కవి రివేరా, బుల్డోజర్ రాజకీయాలు మత మైనార్టీల అస్తిత్వంపై దాడి అనే అంశం వీక్షణం ఎడిటర్ ఎన్ వేణుగోపాల్, తెలుగు సాహిత్యంలో ఇటీవల దోరణులుమార్చిస్టు దృక్పథం అనే అంశంపై చింతకింద కాశీం ఉపన్యసిస్తారన్నారు. విరసం కళాబృందం ఆధ్వర్యంలో నాటక ప్రదర్శన ఉంటాయని కవులు, కళాకారులు, రచయితలు, మేధావులు విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# వార్డు సభ్యులు గ్రామపాలనపై పట్టు సాధించాలి

**ప్రజాపక్షం/మరిపెడ:**నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులు గ్రామ పాలన పైన పట్టు సాధించాలనీ మరిపెడ ఎంపిడిఓ వేణుగోపాల్ రెడ్డి అన్నారు.మరిపెడ మండలం ఎల్లంపేట గ్రామంలోని రైతు వేదికలో చివరి రోజు నిర్వహించిన గ్రామపంచాయితి వార్డు సబ్యుల ఓరియేంటేషన్ శిక్షణ కార్యక్రమంలో డియల్‌పిఓ పుల్లరావు తో కలసి ఆయన పాల్గొని వార్డు సభ్యులకు పంచాయితి రాజ్ చట్టలపై,గ్రామభివృద్ధి,పరిపాలన అంశాలపై అవగాహన కల్పించారు.అనంతరం శిక్షణ పూర్తి చేసుకున్నా సభ్యులకు సర్టిఫికేట్స్ అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ గండి రాధమ్మ,ట్రైనర్లు రామె జీ,ప్రణయ్,సుమన్,దేవయ్య,కార్యదర్శులు మంజు ల, అరుణ్,గోపిచంద్,లక్ష్మణ్,రాజుద్దీన్,మౌనిక ,రజిత ,రాజు,ఆపరేరు ఉమా,వార్డు సభ్యులు,పాల్గొన్నారు.

# కెజిబివిని సందర్శించిన సర్పంచ్ జ్యోతి

**ప్రజాపక్షం/తరిగొప్పుల:** తరిగొప్పుల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సర్పంచ్ అర్జుల జ్యోతి మధుసూధన్ రెడ్డి, కార్యదర్శి తండ రాంబాబు శుక్రవారం సందర్శించారు. పాఠశాలలో పరిశుభ్రత, భోజన నాణ్యతతో పాటు కొత్తగా నిర్మిస్తున్న ప్రహరీ గోడ పనులను వారు పరిశీలించారు. విద్యాలయంలోని సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు గ్రామ పంచాయితి తరుపున అవసరమైన చర్యలు తీసుకుంటామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లోకెజిబివి ప్రత్యేక అధికారి సునీత పాల్గొన్నారు.

# రాష్ట్ర ఒబిసి వరంగల్ జిల్లా అబ్జర్వర్‌గా బొమ్మగాని విక్రం

**ప్రజాపక్షం/కొడకండ్ల:** తెలంగాణ రాష్ట్ర ఒబిసి డిపార్ట్‌మెంట్ వరంగల్ జిల్లా అబ్జర్వర్‌గా బొమ్మగాని విక్రంను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా మండలంలోని రామవరం గ్రామంలో బొమ్మగాని విక్రం గౌడ్‌ను గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కొడకండ్ల సర్పంచ్ దూలం సతీష్, కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు నక్క సారయ్య, తదితరులు కలిసి శుభాకాంక్షలు తెలియజేసి శాలువాలతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు మెంబర్లు మురళి, మహేందర్, నాయకులు శ్రీను, నాగన్న, వీరస్వామి, కుమారస్వామి, యాకస్వామి, లక్ష్మణ్, వీరేందర్, సుధీర్, సంపత్ రెడ్డి, శ్రవణ్, తరుణ్, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ గృహ ప్రవేశానికి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు



**ప్రజాపక్షం/కొడకండ్ల:** ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సి రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని రామవరం గ్రామానికి చెందిన మాజీ కాంగ్రెస్ అధ్యక్షులు నక్క సారయ్య నూతన ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశ కార్యక్రమానికి కొడకండ్ల మండల అధ్యక్షుడు ధరావత్ సురేష్ నాయక్ హాజరై కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ క్రాంతి కుమార్, సీనియర్ నాయకులు వెంగళరావు, నాయకులు రాజేష్ నాయక్, అంజి, బిక్షపతి, సోమశేఖర్, మధుసూధన్, మహేందర్, శ్రీనివాస్, జె శ్రీనివాస్, మురలి, తదితరులు పాల్గొన్నారు.

# విద్యా ప్రమాణాలు పెంచేందుకు ప్రత్యేక ఎక్సలెన్స్ ఇనిషియేటివ్

**ప్రజాపక్షం/జనగామ:**జనగామ జిల్లాలో విద్యా ప్రమాణాలు మరింతగా పెంచేందుకు కలెక్టర్ సందీప్‌కుమార్ ప్రత్యేక కార్యాచరణను సిద్ధమయ్యారు. జాతీయ విద్యా విధానం 2020, లక్ష్యాలకు అనుగుణంగా 2026—27 విద్యాసంవత్సరానికి గాను అకాడమిక్ ఎక్సలెన్స్ ఇనిషియేటివ్ పేరుతో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో బోధన, అభ్యాసం, మూల్యాంకనం, పర్యవేక్షణ వ్యవస్థలను ఒకే విధానంతో అమలు చేయడం, విద్యార్థుల్లో భావనాత్మక అవగాహన, శాస్త్రీయ దృక్పథం, సమస్యల పరిష్కార నైపుణ్యాలు, సృజనాత్మక ఆలోచనా సామర్థ్యాలను పెంపొందించడం



లక్ష్యంగా కార్యక్రమాలు చేపట్టారు. ఈ అకాడమిక్ ఫ్రేమ్ వర్క్, జాతీయ విద్యా విధానం 2020,ఎన్‌సిఎఫ్ ఎస్ఇ 2023, ఎస్‌సిఇఆర్‌టి తెలంగాణ మార్గదర్శకాలు, నిరంతర సమగ్ర మూల్యాంకనం సిఫారసుల అమలు చేస్తున్నారు. ప్రతి నెల బోధన ప్రణాళికలు, అధ్యాయాల పంపిణీ, అభ్యాస లక్ష్యాలు, విద్యార్థుల్లో కనిపించే సాధారణ అపోహలు, వాటి నివారణకు తరగతి గది వ్యూహాలు, ప్రయోగశాల కార్యక్రమాలు స్థానిక వనరుల వినియోగం కాన్సెప్ట్ మ్యాప్స్, పరిశోధనాత్మక అభ్యాసం వంటి వినూత్న బోధనా విధానాలను ఇందులో పొందుపర్చారు. ఈ కార్యక్రమాలు మూడు దశల్లో చేపట్టాలని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు మార్గనిర్దేశకాలు జారీ చేస్తున్నారు. దీనితో జిల్లాలో విద్యాప్రమాణాలు పెరిగే అవకాశాలు ఉంటాయని తెలపడంతో పాటు వాటి నిరూపన లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే పల్లా

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** జనగామ పట్టణ కేంద్రంలోని సాయిరాం కన్వెన్షన్‌లో శుక్రవారం జనగామ పట్టణానికి చెందిన మిత్రుడు పులిగిల్ల శివకుమార్ చెల్లి శ్రావణి వివాహం సందర్భంగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, యూత్ సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా యాదగిరిగౌడ్ పునర్నియామకం

**ప్రజాపక్షం/తరిగొప్పుల:** మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా వగలబోయిన యాదగిరిగౌడ్ మరోసారి ఎన్నిక కావడంతో మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా యాదగిరిగౌడ్ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి రెట్టింపు ఉత్సాహంతో కృషి చేస్తానని, ప్రతి కార్యకర్తకు అందుబాటులో ఉంటానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన జనగామ నియోజకవర్గ ఇంచార్జి కొమ్మూరి ప్రతాపరెడ్డి, ఎంపీ చామల కిరణ్ కుమార్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి, యువజన నాయకుడు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మండల నాయకులు, జిల్లా నాయకులు, యువజన నాయకులు, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా మహ్మద్ మసూద్

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా మహమ్మద్ మసూద్ నియామకం పార్టీ పట్ల ఆయన చూపిన నిబద్ధత, నిజాయితీ, విధేయతకు దక్కిన గుర్తింపని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. పార్టీకి ఆయన చేసిన సేవలను గుర్తించిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆయనను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా నియమించడం పట్ల పార్టీ శ్రేణులు ఆనందం వ్యక్తం చేస్తున్నాయి. ఈ సందర్భంగా మసూద్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌కి, ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు లకావత్ ధన్వంతి లక్ష్మి నారాయణ నాయక్, యువ నాయకులు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఎమ్యూనరేషన్ ఫారాలు ఇవ్వకుంటే ఓటు గల్లంతే: తహసీల్దార్

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** ప్రత్యేక సంక్షిప్త ఓటరు జాబితా 2026 ప్రక్రియలో భాగంగా ఓటర్లు తమ ఎన్యుమరేషన్ ఫారాలను వెంటనే సమర్పించాలని, లేదంటే ముసాయిదా ఓటరు జాబితాలో పేరు నమోదు కాదని మండల తహశీల్దార్, ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ ఇంద్రపల్లి హుస్సేన్ ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. మండలంలోని ఓటర్లందరు ఈ ప్రక్రియకు పూర్తి స్థాయిలో సహకరించాలన్నారు. ఓటర్లు తమ వద్ద ఉన్న ఫారాలను పూర్తిగా పూరించి వాటికి అవసరమైన ధృవీకరణ పత్రాలను జతచేసి వెంనే సంబంధిత బీఎల్‌వో లకు అందజేయాలన్నారు. కావున ఓటు హక్కును కోల్పోకుండా ఉండేందుకు ప్రజలందరు త్వరితగతిన స్పందించి అధికారులకు సహకరించాలన్నారు.

# దేవాదాయ శాఖ మంత్రిని కలిసిన డిసిసి ప్రెసిడెంట్, టిపిసిసి సభ్యుడు

**ప్రజాపక్షం/జనగామ:** దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను శుక్రవారం జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి, టిపిసిసి సభ్యులు, యాదగిరిగుట్ట లక్ష్మి నర్సింహ్మ స్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు డాక్టర్ లక్ష్మి నారాయణ నాయక్ మర్యాదపూర్వకంగా కలిశారు. పూల బొకేను అందజేసి శాలువాతో సత్కరించారు. యాదగిరిగుట్ట లక్ష్మి నర్సింహ్మస్వామి దేవస్థానం ట్రస్ట్‌బోర్డు సభ్యుడిగా అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ అభివృద్ధి, భక్తులకు మెరుగైన సేవలు అందించడం, సైక్లాలు వంటి వాటిపై తన వంతు పాత్ర పోషిస్తానన్నారు.

# తాటిచెట్టుపై నుండి వ్యక్తికి తీవ్ర గాయాలు



ప్రజాపక్షం/జఫర్‌గడ్: మండలంలోని షాపల్లి గ్రామానికి చెందిన తాళ్లపల్లి వెంకన్న (50) తాడిచెట్టుపై నుండి పడడంతో తీవ్ర గాయాలపాలయ్యారు. శుక్రవారం రోజువారీ వృత్తిలో భాగంగా ఉదయం తాటి చెట్టు ఎక్కిన వెంకన్న ప్రమాదవశాత్తు చెట్టు పై నుంచి కింద పడిపోయారు. దీంతో ఆయనకు తీవ్ర గాయాలు కావడంతో కుటుంబ సభ్యులు వెంటనే చికిత్స నిమిత్తం వరంగల్‌లోని ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయనకు చికిత్స కొనసాగుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

# నివాళులు అర్పించిన ఆర్యవైశ్య సంఘం నాయకులు




ప్రజాపక్షం/జఫర్‌గడ్: ఆర్యవైశ్య సంఘం సీనియర్ నాయకులు పట్టు రోశయ్య మృతిచెందడంతో వారి కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిటిమల్ల కృష్ణమూర్తితో కలిసి జఫర్‌గడ్ ఆర్యవైశ్య నాయకులు కుటుంబాన్ని పరామర్శించి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు అంచూరి యుగంధర్, నాయకులు రమేష్, నాగరాజు, సుధాకర్, హరిశంకర్, శ్రీధర్, కాంగ్రెస్ నాయకులు డా. సోమనారాయణ పాల్గొన్నారు.

# రూ.50 వేల ఆర్థిక సాయం అందజేత

ప్రజాపక్షం/కొండపాక : దుద్దెడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అటెండర్‌గా విధులు నిర్వహిస్తూ ఇటీవల ఆకస్మికంగా మృతి చెందిన మిద్దె కృష్ణమూర్తి (కిష్టయ్య) కుటుంబానికి విద్యాశాఖ అధికారులు రూ.50 వేల ఆర్థిక సాయం అందజేశారు. కొండపాక మండల విద్యాశాఖ అధికారి, దుద్దెడ ఉన్నత పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయురాలు రజిని, ఉపాధ్యాయులు మృతుని చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.30,000తో పాటు దుద్దెడ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుల సిబ్బంది స్వచ్ఛందంగా సమకూర్చిన రూ.20,000 కలిపి మొత్తం రూ.50, 000ను మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు తప్పేట్ల యాదగిరి, ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# స్కోలియోసిస్ వెన్నెముక వైకల్యాలను నివారించవచ్చు

## స్కోలియోసిస్ అవేర్నెస్ మంత్ సందర్భంగా యశోద హాస్పిటల్స్ అవగాహన కార్యక్రమం




ప్రజాపక్షం /హన్మకొండ టౌన్ : సోమాజిగూడ యశోద హాస్పిటల్స్ స్కోలియోసిస్ వ్యాధిపై అవగాహన కల్పిస్తోంది. స్కోలియోసిస్ అనేది వెన్నెముకకు సంబంధించిన సమస్య. చాలా సందర్భాల్లో సమస్య తీవ్రమయ్యే వరకు దీన్ని గుర్తించలేకపోతున్నారు. రెగ్యులర్ హెల్త్ చెకప్ల ద్వారా దీన్ని ముందుగానే గుర్తించి, సరైన సమయంలో చికిత్స తీసుకుంటే వెన్నెముక వంకరపోవడం, దీర్ఘకాలిక నొప్పి మరియు సంక్లిష్టమైన సర్జరీల అవసరాన్ని చాలా వరకు తగ్గించవచ్చని వైద్య నిపుణులు స్పష్టం చేస్తున్నారు.స్కోలియోసిస్ సాధారణంగా కౌమారదశలో టీనేజ్ వస్తుంది కాబట్టి, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, వైద్యులు పిల్లల్లో కనిపించే ప్రారంభ లక్షణాలను జాగ్రత్తగా గమనించాలి. భుజాలు అసమానంగా ఉండటం, హిప్ లెవెల్స్,నడుము,తుంటి భాగం సమానంగా లేకపోవడం, ఒక వైపు భుజం ఎముక బయటకు రావడం లేదా వెన్నెముకలో స్పష్టమైన వంపు కనిపించడం వంటి లక్షణాలను గుర్తించాలి.స్కోలియోసిస్ అనేది ఒక త్రీడైమెన్షనల్ వెన్నెముక వైకల్యం. ఇందులో వెన్నెముక పక్కకు వంగిపోవడమే కాకుండా తిరిగినట్లు రొటేట్ అవుతుంది. ప్రారంభ దశలో ఉన్న చాలా కేసులను అబ్జర్వేషన్, ఫిజియోథెరపీ మరియు బ్రేసింగ్ వెన్నెముకకు సపోర్ట్ ద్వారా మేనేజ్ చేయవచ్చు. కానీ చికిత్స తీసుకోకుండా వదిలేస్తే మాత్రం, శారీరక ఆకృతి దెబ్బతినడం, ఊపిరితిత్తుల పనితీరు తగ్గడం, తగ్గని వెన్ను నొప్పి, మానసిక ఒత్తిడి వంటి తీవ్ సమస్యలకు దారితీస్తుంది.సోమాజిగూడ యశోద హాస్పిటల్స్లో స్కోలియోసిస్ పేషెంట్స్ కోసం సమగ్రమైన కేర్ అందుబాటులో ఉంది. అడ్వాన్స్డ్ డయాగ్నస్టిక్ ఎవాల్యుయేషన్, స్కోలియోసిస్ ఈ సందర్భంగా సోమాజిగూడ స్పెషలిస్ట్ స్పైన్ సర్జన్ డాక్టర్ మధు కిరణ్ యారగడ్ల మాట్లాడుతూ స్కూలియోసిస్ మనది కేవలం కోరు కూర్చునే లేదని నిలబడే బంగిమ సరింగా లేకపోవడం వల్ల వచ్చే సమస్య కాదు ఇది వెన్నెనుక నిర్మాణానికి సంబంధించిన సమస్య దీనికి సరైన సమయంలో పరీక్షలు అవసరం సంతోషకరమైన విషయం ఏమిటంటే దీని ముందుగానే గుర్తించేప్పటికప్పుడు గమనిస్తూ ఉంటే చాలామంది అవసరం ఉండదు. పిల్లల బూజాలు నడుము వీపు భాగంలో ఏమైనా అసమర్థులు కనిపిస్తే తల్లిదండ్రు ఎప్పుడు నిర్లక్ష్యం చేయకూడదని ముందుగానే గుర్తించడం. నిపుణుల మార్గదర్శకం, సరైన చికిత్స తీసుకోవడం ద్వారా పిల్లలు పెద్దలకు చురుకైన ఆరోగ్యమైన జీవితాన్ని గడుపుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్స్,సిబ్బంది పాల్గొన్నారు.

# 65వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నేదునూరి సునీల్



ప్రజాపక్షం/హసన్ పర్తి : పదవి కోసం కాదు ప్రజల కోసం తన ప్రయాణం ప్రజాసేవే తన జీవిత లక్ష్యమని 65వ డివిజన్ అధ్యక్షుడిగా నియమించబడిన నేదునూరు సునీల్ అన్నారు. వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్65వ డివిజన్ అధ్యక్షుడు ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్యకర్తకు చెమట గౌరవం నా బాధ్యత కష్టకాలంలో అండగా నిలవడం నా కర్తవ్యం నమ్మకంతో నడిచే ప్రతి సైనికుడు ధైర్యం నింపుగా తోడుగా ఉంటాను అని నేదునూరు సునీల్ అన్నారు.ప్రతి పేద ఇంటిగడుపే ప్రజా పాలన వెలుగులు చేరాలని ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన కుటుంబానికి చేరాలని ఆశలతో ఎదురుచూసే ప్రతి కన్నీటిలో చిరునవ్వు నింపడమే నా సంకల్పమని ప్రజల నమ్మకమే నా బలమని మానవత్వం నా మార్గం అభివృద్ధి సంక్షేమం సమానత్వం అనే మూడు సూత్రాలతో ముందుకు సాగుతానని మీ ఆశీర్వాదం కార్యకర్తల సహకారం ప్రజల ఆశీర్వాదం తోడుంటే మన 65వ డివిజన్ అభివృద్ధి పదంలో నడపడమే నా జీవిత లక్ష్యం అని అన్నారు. ప్రజల కోసం పుట్టిన ప్రతి అడుగు ప్రజాసేవ కోసం చేసే ప్రతి అడుగు కార్యకర్తగా పేదలకు భరోసాగా ప్రయాణం నిరంతరం కొనసాగుతుందని తెలిపారు.

# భద్రకాళి ఆలయం వద్ద ఉద్రిక్తత



ప్రజాపక్షం/ వరంగల్: కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ (కూడా) భూముల వేలం వ్యవహారంపై అధికార, ప్రతిపక్ష నేతల మధ్య సవాళ్లు, ప్రతి సవాళ్ల నేపథ్యంలో శుక్రవారం భద్రకాళి అమ్మవారి ఆలయం వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా పోలీసులు భారీగా బందోబస్తు ఏర్పాటు చేసి, బిఆర్ఎస్ నాయకుడు మర్రి యాదవ రెడ్డి సహా పలువురు నేతలను ఆలయానికి చేరుకునేలోపే ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. కూడా భూముల వేలంలో సుమారు రూ.50 కోట్ల మేర అవినీతి జరిగిందని బిఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. ఈ ఆరోపణలను ప్రస్తుత కుడా చైర్మన్ ఇనుగాల వెంకటరమణారెడ్డి ఖండిస్తూ, తాను ఎలాంటి అక్రమాలకు పాల్పడలేదని భద్రకాళి అమ్మవారి సన్నిధిలో ప్రమాణం చేసేందుకు సిద్ధమని బహిరంగ సవాల్ విసిరారు. దీనికి ప్రతిస్పందనగా బిఆర్ఎస్ నాయకుడు మర్రి యాదవ రెడ్డి సవాల్‌ను స్వీకరించి, పార్టీ నాయకులతో కలిసి తడి బట్టలతో ఆలయంలో ప్రమాణం చేసేందుకు బయలుదేరారు. ఇదే సమయంలో ఇనుగాల వెంకటరమణారెడ్డి కూడా ప్రమాణానికి సిద్ధమవడంతో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. ఈ నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు ఆలయం పరిసరాల్లో భారీగా మోహరించారు. ఆలయానికి చేరుకునేలోపే మర్రి యాదవ రెడ్డి, ఇతర బిఆర్ఎస్ నాయకులను అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ కార్యకర్తలు, పోలీసుల మధ్య తోపులాట, వాగ్వాదం చోటుచేసుకోగా, పార్టీ శ్రేణులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశాయి. అనంతరం అదుపులోకి తీసుకున్న నాయకులను పోలీసులు పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

# అటెండర్ గుండె పోటుతో మృతి

ప్రజాపక్షం/కొండపాక : కార్మిక ఉద్యమాలకు విశేష సేవలందించిన వీఆర్ఏల సంఘం జిల్లా కార్యదర్శి, సీఐటీయూ మాజీ మండల అధ్యక్షుడు మిద్దె కృష్ణమూర్తి (కిష్ట) అకాల మరణం కార్మిక ఉద్యమాలకు తీరని లోటని సీపీఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి అన్నారు. శుక్రవారం కిష్టయ్య భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఆయన, విఆర్ఎల హక్కులు, కార్మికులు, ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం కిష్టయ్య ఎన్నో ఉద్యమాలకు నాయకత్వం వహించారని కొనియాడారు.ప్రభుత్వం కిష్టయ్య కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కాముని గోపాలస్వామి, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాళ్లబండి శశిధర్, సిఐటియు జిల్లా నాయకులు, సిపిఎం నాయకులు, విఆర్ఎల సంఘం ప్రతినిధులు, గ్రామపంచాయతీ కార్మికులు, హమాలీలు తదితరులు పాల్గొని కిష్టయ్యకు ఘనంగా నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# పకడ్బందీగా సర్ ప్రక్రియ

ప్రజాపక్షం / గంగాధర : ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్పెషల్ ఇన్‌టెన్సివ్ రివిజన్ (సర్) ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని గంగాధర ఎంపిడివో దమ్మని రాము సూచించారు. శుక్రవారం మండంలోని గట్టుభూత్కూర్ గ్రామంలో ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫాంల పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించారు. అర్హులైన ప్రతి ఓటర్‌కు ఫారాలు అందజేయాలన్నారు. నిబంధనలకు అనుగుణంగా ధృవీకరిస్తూ పారదర్శకంగా కార్యక్రమాన్ని నిర్వహించాలని బిఎల్‌వోలకు సూచించారు. ప్రజలకు గణన ఫారంను సక్రమంగా నింపే విధానం, అవసరమైన ధృవీకరణ పత్రాలు, నిర్ణీత గడువులోపు ఫారంలను సమర్పించాల్సిన అవసరాన్ని వివరించారు. ప్రతి అర్హులైన ఓటరు ఈ ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని తమ ఓటరు వివరాలను సరిచూసుకొని అవసరమైన మార్పులు, చేర్పులు, తొలగింపుల కోసం సంబంధిత బూత్‌లెవల్ అధికారులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్కాపురం రాజేశ్వరి, బూత్‌లెవల్ అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పచ్చదనంపై గొడ్డలి వేటు



## లక్షల ప్రజా ధనం వృదా

ప్రజాపక్షం/జగదేవ్‌పూర్; పచ్చదనం పెంపొందించి కాలుష్యాన్ని తగ్గించాలన్నా ఉద్దేశ్యంతో హరిత హారంలో బాగంగా నాటిన చెట్లు నేడు గొడ్డలి వేటుకు గురవుతున్నాయి. లక్షలు వెచ్చించి నాటిన చెట్లు నేడు ఉనికి లేకుండా నరికి వేస్తున్న సంబంధిత అధికారులు చూచిచూడనట్లుగా వ్యవహరిస్తుండంతో పకృతి ప్రేమీకులు అధికారుల తీరుపై మండి పడుతున్నారు. లక్షల ప్రజా ధనంతో నాటిన చెట్లను నరికి వేస్తున్న వాటిని రక్షించేందుకు అధికారులు చర్యలు తీసుకోకపోవడం విచారకరం. గత ప్రభుత్వం అధికారంలో హరితహారంలో నాటిన చెట్లను ఎవరైన నిరికివేస్తే సదరు వ్యక్తులపై కఠినంగా వ్యవహరించిన అధికారులు ప్రస్తుతం వారి కండ్లముందే మహా వృక్షాలను నరికి వేస్తుంటే నోరుమోదపడంలేదని ఆయా గ్రామాల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. మండలంలోని మునిగడప నుండి జగదేవ్ పూర్ వరకు రోడ్డు ఇరువైపుల ప్రయాణీకులకు నీడను, ఆహ్లాదాన్ని పంచేందుకు నాటిన వివిధ రకాల చెట్లను విద్యుత్ వైర్లకు అడ్డుగా వస్తున్నాయని ట్రాన్స్‌కో అధికారులు అను నిత్యం నరికి వేస్తున్నప్పటికి వాటిని రక్షించించేందుకు ఎవరు ముందుకు రాకపోవడం విచారకరం. ఒక పక్క వన మహోత్సవాలను నిర్వహిస్తున్న అధికారులు నాటిన చెట్లను నరికి వేస్తుంటే బాధ్యులైన వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని పేర్కొంటున్న అధికారులు పేరిగిన చెట్లను ద్వంసం చేస్తూ వన మహోత్సవాలు నిర్వహించడం ఏమిటని ప్రజలు చర్చించుకుంటున్నారు. ప్రతి గ్రామంలో రోడ్లకు ఇరువైపుల నాటిన చెట్లు నరికి వేతకు గురై మోడు బారిన మొదల్లతో దర్శనమిస్తున్నాయి. ఇప్పటికైన అధికారులు నాటిన ప్రతి చెట్టును సంరక్షించే విధంగా చోరవ చూపాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## 1వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా రామన్న గౌడ్

**ప్రజాపక్షం/హసన్ పర్తి :** గ్రేటర్ వరంగల్ పరిధి 1వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా ముచ్చర్ల గ్రామానికి చెందిన చిర్ర రామన్న గౌడ్ ను తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ నియమించారు. ఈ సందర్భంగా 1వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికైన చిర్ర రామన్న గౌడ్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజుకు హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్ రాంరెడ్డికి, యూత్ కాంగ్రెస్ హనుమకొండ అధ్యక్షులు దిలీప్ రాజుకు, తన నియామకానికి సహకరించిన 1వ, డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలందరికీ ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు.

## అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందించాలి




**ప్రజాపక్షం/ వరంగల్ :** ఇండ్ల పట్టాలు, ఇందిరమ్మ ఇళ్లను అర్హులైన పేదలందరికి అందించాలని సిపిఐ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సిగారపు బాబు అన్నారు. వరంగల్ పట్టణంలోని సిపిఎం పార్టీ జిల్లా కార్యాలయంలో రామ సందీప్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన పార్టీ కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన సింగారపు బాబు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం(ఎస్ఐఆర్) స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ తో ఓట్ల సర్వే నిర్వహిస్తుందని, ఓట్ల సర్వే పేరుతో కేంద్ర ప్రభుత్వం ఓట్ల తొలగింపు ప్రక్రియను చేస్తుందన్నారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక వాగ్దానాలు ఇచ్చి పేదల ఓట్లతో అధికారంలోకి వచ్చి నేడు పేదలపై న ఉక్కు పాదం మోపుతుందన్నారు. గత 20 సంవత్సరాలుగా వరంగల్ నగరం లో ఇంటి స్థలం లేని నిరుపేదలు దేవాదయ, ప్రభుత్వ, చెరువుశికం భూముల్లో సుమారు ముప్పై వేల కుటుంబాలు గుడిసెలు వేసుకొని నివసిస్తున్నాయన్నారు. ఈ 20 ఏండ్లలో ప్రభుత్వాలు మారిన పేదలను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు కానీ వారి ఓట్లు వేయించుకోని అధికారంలోకి వచ్చాయన్నారు. నేటికి కొన్ని గుడిసె సెంటర్‌లలో కనీస వసతులు కరెంట్, నీరు, రోడ్లు లేకుండా చీకట్లో కాలం వెళ్లదీస్తున్నాయని, గుడిసె వాసులకు ఇంటి పట్టాలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు కట్టించి, మౌలిక సదుపాయలు కల్పించాలని కోరుతూ జులై 6 న ఛలో హైదరాబాద్ కి సిపిఎం పార్టీ పిలుపు నీచ్చిందన్నారు . కావున ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి పార్టీ కార్యకర్తలు, గుడిసెవాసులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కొరారు. ఈ కార్యక్రమం సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దుర్గయ్య, శాఖ కార్యదర్శులు తూర్పటి కవిత, పల్లపు కోమల, ఓర్సు రేణుక, ఇమ్మడి శ్రీనివాస్, చాగంటి ఉపేందర్, ధైదా పున్నం, చేగొండ రాజు, గాధం లక్ష్మణ్, పార్టీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## భూముల రీ-సర్వేపై అవగాహన సదస్సు నిర్వహణ



**ప్రజాపక్షం/ఎల్కతుర్తి :** తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన భూముల రీసర్వే కార్యక్రమంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని వల్భపూర్ గ్రామంలో శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అడిషనల్ కలెక్టర్ ఎన్. రవికుమార్, ట్రైనీ కలెక్టర్ రోహిత్ నేత, ఆర్డీఓ వెంకటేష్, ఏడీఎస్ఎల్ఆర్ నూర్ సింగ్, ఎమ్మార్వో ప్రసాదరావు, సర్వేయర్ ప్రవీణ్ కుమార్ హాజరయ్యారు. అలాగే గ్రామ సర్పంచ్ పొన్నగంటి శ్వేత శ్రీనివాస్, ఉప సర్పంచ్ అంబాల అనిల్ కుమార్, పంచాయతీ కార్యదర్శి శైలజ, వార్డు సభ్యులు, గ్రామస్తులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ ఎన్. రవి కుమార్ మాట్లాడుతూ భూముల రీసర్వేపై ఎలాంటి అపోహాలు పెట్టుకోవద్దని సూచించారు.ప్రభుత్వం రైతుల ప్రయోజనాల కోసం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని, భూములకు సంబంధించి స్పష్టమైన రికార్డులు ఏర్పడటానికి ఇది ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. రైతులందరూ అధికారులకు పూర్తి సహకారం అందించాలని కోరారు.రీసర్వే ప్రక్రియలో ఎలాంటి సందేహాలు ఉన్నా సంబంధిత ప్రభుత్వ అధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని ఆయన సూచించారు. ఆర్డీఓ వెంకటేష్ గ్రామస్తులకు, రైతులకు భూ సర్వే ప్రాముఖ్యతను వివరించి అవగాహన కల్పించారు.గ్రామ సర్పంచ్ పొన్నగంటి శ్వేత శ్రీనివాస్ మాట్లాడుతూ తమ గ్రామంలో ఈ కార్యక్రమం ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారుకార్యక్రమం ప్రశాంతంగా సాగగా, గ్రామస్తులు భూముల రీసర్వేకు సంబంధించిన పలు అంశాలపై అధికారులతో చర్చించి తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

## మెత్రాసన నూతన పీఠ కాపరికి ఎమ్మెల్యేల శుభాకాంక్షలు



**ప్రజాపక్షం/కాజీపేట :** వరంగల్ మెత్రాసన నియమిత పీఠ కాపరి దుర్గంపుడి విజయపాల్ గ పీఠాధిపత్య అభిషేక మహోత్సవానికి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట శాసన సభ్యులు కేఆర్ నాగరాజు, డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా నూతన పీఠ కాపరి దుర్గంపుడి విజయపాల్ ను శాలువాతో ఘనంగా సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన పీఠాధిపత్యంలో వరంగల్ మెత్రాసనం ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలను మరింత విస్తరించి, సమాజానికి శాంతి, సామరస్యం, మానవతా విలువలను చాటిచెప్పేలా ముందుకు సాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మత పెద్దలు, ప్రజాప్రతినిధులు, క్రైస్తవ విశ్వాసులు, కాంగ్రెస్ నాయకులు, పాల్గొన్నారు.

## రాజకీయ ఉనికి కోసమే తడిబట్టల డ్రామాలు

### మర్రి యాదవరెడ్డి వ్యాఖ్యలపై కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి తీవ్ర ఆగ్రహం



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** హనుమకొండ బాలసముద్రంలోని కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ భూముల వేలంలో అవినీతి జరిగిందంటూ మాజీ చైర్మన్ మర్రి యాదవరెడ్డి చేసిన ఆరోపణలను కుడా ప్రస్తుత చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి తీవ్రంగా ఖండించారు. ఈ విషయమై ఆయన శుక్రవారం తన నివాసంలో మాట్లాడారు. బాలసముద్రం భూముల వేలం ప్రక్రియ అంతా చట్టబద్ధంగా, అత్యంత పారదర్శకంగా జరిగిందని,ఈ వేలం ద్వారా ప్రభుత్వానికి రూ. 100 కోట్లకు పైగా ఆదాయం సమ్మకూరిందని, ఎక్కడా ఎలాంటి అవినీతికి తావులేదన్నారు. మర్రి యాదవరెడ్డి చేసిన ఆరోపణలను నిరూపించడానికి, తాను అన్ని రికార్డులు, పక్కా ఆధారాలతో భద్రకాళి అమ్మవారి గుడికి వెళ్లేందుకు సిద్ధమయ్యానని, నిజాలు ప్రజల ముందు పెట్టడమే తన ఉద్దేశం అన్నారు. తాను ఆధారాలతో గుడికి బయల్దేరుతున్న క్రమంలో పోలీసులు తనను హనుమకొండ రామకృష్ణ కాలనీలోని తన నివాసం నుండి వెళ్లకుండా అడ్డుకోవడం దురదృష్టకరమని, చట్టాన్ని గౌరవించే వ్యక్తిగ్గా తాను పోలీసుల విజ్ఞప్తికి సహకరించానని అన్నారు. రాజకీయ ఉనికి కోసమే యాదవరెడ్డి భద్రకాళి ఆలయం వద్ద తడిబట్టల డ్రామాలకు తెరలేపారని, ఆధారాలు లేకుండా పవిత్రమైన గుడికి వెళ్లి తప్పుడు ప్రమాణాలు చేస్తే అమ్మవారి శాపానికి గురవుతారని,నిజంగా మీ దగ్గర ఆధారాలు ఉంటే మీడియా ముందుకు గానీ, విచారణ సంస్థల ముందుకు గానీ తీసుకురావాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ప్రతిష్టను, కుడా సంస్థ పరువును భంగం పరిచే విధంగా అవాస్తవాలు ప్రచారం చేస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని చైర్మన్ హెచ్చరించారు. కావున మీడియా మిత్రులు ఈ వాస్తవాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరుతున్నామన్నారు.

## దళితులను భూ నిర్వాసితులను చేయొద్దు

**ప్రజాపక్షం /ఎల్కతుర్తి:** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం దండేపల్లి గ్రామ శివారులో ప్రభుత్వ భూమిలో బిపిసిఎల్ భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ నిర్మాణం పేరుతో దళితులను భూ నిర్వాసితులను చేయొద్దు అని దళిత హక్కుల పోరాట సమితి డి హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ ఒక ప్రకటన ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేశ ప్రధాన మంత్రి గా పి. వి. నరసింహారావు ఉన్నప్పుడు రైతు కూలీ పోరాటాల ఫలితంగా భూ సంస్కరణలు వచ్చాయి, అందులో భాగంగా 1991 లో దండేపల్లి గ్రామ శివారులోని సర్వే నంబర్ 439లో ఉన్న సుమారు 170 ఎకరాల 27 గుంటల ప్రభుత్వ భూమిలో, గతంలో 289 మంది నిరుపేదలకు పట్టాలు పంపిణీ చేశారు. ఇంకా సుమారు 40 ఎకరాల భూమి నీ మండలంలోని గుంటూరుపల్లి కి చెందిన కమ్మ కులస్తులకు అక్రమంగాపట్టాలు జారీ చేసిన గత రెవెన్యూ అధికారి, దళితులు మరియు ఇతర బి సి లు అనేక సంవత్సరాలుగా ఆ భూమిని సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఇలాంటి పరిస్థితిలో ప్లాంట్ నిర్మాణం పేరుతో భూములను స్వాధీనం చేసుకుంటే, అక్కడ జీవిస్తున్న దళితులు, పేద రైతులు, వ్యవసాయ కూలీలు భూ నిర్వాసితులుగా మారే ప్రమాదం ఉంది. ముందుగా అక్కడి ప్రజల అభిప్రాయాలు తెలుసుకోవాలి, భూ హక్కులను రక్షించాలి, పునరావాసం, నష్టపరిహారం, జీవన భద్రత వంటి అంశాలపై పూర్తి స్పష్టత ఇవ్వకుండా ఎలాంటి నిర్ణయాలు తీసుకోరాదు. దళితుల భూములు, జీవన హక్కులకు భంగం కలిగించే విధంగాబిపిసిఎల్ ప్లాంట్ నిర్మాణాన్ని డీహెచ్‌పీఎస్ తీవ్రంగా వ్యతిరేకిస్తుంది ఉన్నారు. అవసరమైతే ప్రజలతో కలిసి ఉద్యమం చేపట్టి ప్లాంట్ నిర్మాణాన్ని అడ్డుకుంటాం అని ఈ ప్రకటన ద్వారా హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి శనిగరం రాజకుమార్, నాయకులు మంచాల రమ, మొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

## చట్టబద్ధమైన దత్తత శ్రేయస్కరం : కలెక్టర్ చాహత్

**ప్రజాపక్షం/హనుమకొండ :** మాతృత్వం ఒక వరమని అందుకు పిల్లలు లేని దంపతులకు చట్టబద్ధమైన దత్తత ఉత్తమ మార్గం అని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి అన్నారు. శుక్రవారం మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ అనుబంధ ప్రత్యేక దత్తత విభాగం కేంద్ర దత్తత వనరుల ప్రాధికార సంస్థ నియమ నిబంధనలకు ఎంపికైన నాలుగు నెలల శిశువు, పదహారు సంవత్సరాల బాలుడి దత్తతను హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలానికి చెందిన దంపతులు, రాజన్న సిరిసిల్ల జిల్లాకి చెందిన దంపతులకు దత్తత కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర దత్తత వనరుల ప్రాధికార సంస్థ నియమ నిబంధనలకు అనుగుణంగా దత్తత తీసుకోవాలని అన్నారు. అక్రమ దత్తత తీసుకోవడం చట్ట విరుద్ధమని, అలాంటి చర్యలకు పాల్పడొద్దని పేర్కొన్నారు. పిల్లలను దత్తత తీసుకున్న దంపతులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ఎం. విశ్వజ, బాల రక్ష భవన్ కో ఆర్డినేటర్ అవంతి, సోషల్ వర్కర్ సంగి చైతన్య, ఎక్స్టెన్షన్ ఆఫీసర్ ఆశ, మౌనిక, తదితరులు పాల్గొన్నారు.

## నడికూడను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుదాం

**ప్రజాపక్షం /నడికూడ:** హనుమకొండ జిల్లా నడికూడ మండల కేంద్ర గ్రామస్తులంతా తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామాన్ని క్లీన్ అండ్ గ్రీన్ గా కృషి చేస్తానని నడికూడ గ్రామపంచాయతీ కార్యదర్శి బిక్షపతి కోరారు.మాట్లాడుతూ గ్రామపంచాయతీ సిబ్బందితో కలిసి గ్రామంలోని ఇళ్ల ముందు పేరుకుపోయిన చెత్తతో పాటు సైడ్ డ్రైనేజీల్లోని వ్యర్థాలను తొలగించే ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంలో భాగంగా ఈ వర్షాకాలంలో చెత్తను సైడ్ డ్రైనేజీల్లో వేయడం వల్ల నీరు నిల్వ ఉండి దోమలు,ఈగలు పెరిగి విష జ్వరాలు వ్యాపించే ప్రమాదం ఉంటుందని గ్రామాన్ని క్లీన్ అండ్ గ్రీన్ గా చేయడానికి నా శాయశక్తుల కృషి చేస్తానని గ్రామంలో ఎక్కడైనా సైడ్ డ్రైనేజీలు,పారిశుధ్య సమస్యలు జీపీకీ అందించాలని,సిబ్బంది తక్షణమే శుభ్రపరిచే విధంగా చేస్తారని గ్రామ ప్రజల ఆరోగ్యమే మాకు ముఖ్యమని గ్రామ పరిశుభ్రతకు గ్రామస్తులందరం సహకరించాలని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుకుందామని గ్రామస్తులను కోరుతున్నానని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిపి సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా లక్ష్మణ్‌నాయక్ నియామకం



**ప్రజాపక్షం / వేలేరు :** హనుమకొండ జిల్లా వేలేరు మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా మురావత్ లక్ష్మణ్‌నాయక్ ఎన్నికైన సంధర్భంగా వేలేరు గ్రామసర్పంచ్ బిల్ల యాదగిరి,మాజీసర్పంచ్ విజయపురి మల్లికార్జున్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం లక్ష్మణ్‌నాయక్ నివాసంలో లక్ష్మణ్‌నాయక్‌ను శాలువాతో సన్మానం చేశారు. ఈసంధర్భంగా లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ వేలేరు మండల అధ్యక్షుడిగా నియామకానికి కారణమైన స్టేషన్‌ఘన్‌పూర్ ఎంఎలఃఎ కడియం శ్రీహరి,వరంగల్ ఎంపి కడియం కావ్య,కాంగ్రెస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు ఇనుగాల వెంకట్‌రామ్‌రెడ్డిలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపు తూ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్మచేయకుండా పార్టీ ఆదేశాను సారం కట్టుబడి పార్టీ అభివృద్ధికి కృషిచేస్తానని అన్నారు.పార్టీ అధిష్టానం మేరకు ఎంఎల్ఎ,ఎంపి,సీనియర్ నాయకుల సూచనలు,సలహాల మేరకు పార్టీ కార్యక్రమాలను సమర్దవంతంగా నిర్వహించడమేకాకుండా ప్రతి కాంగ్రెస్ కార్యకర్తను గౌరవించి అందరిని సమాన దృష్టితో కలుపుకొని ముందకు సాగుతానని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ సిద్దాంతాలను గ్రామస్థాయికి తీసుకెల్లి ప్రజాసమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రభుత్వ సంక్షేమపథకాలు అర్హులైన ప్రతిఒక్కరికి అందేలా కృషిచేస్తానని లక్ష్మణ్‌నాయక్ పేర్కొన్నారు.

## నిధులు విడుదల చేయడంపై ఎమ్మెల్యే కృతజ్ఞతలు

**ప్రజాపక్షం/శివ్వంపేట :** శివ్వంపేట మండలంలోని పలు గ్రామాలకు అభివృద్ధి పనులకు నిధుల విడుదలపై బీఆర్ఎస్ మండలాధ్యక్షులు రమణాగౌడ్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని శివ్వంపేట, చిన్నగొట్టిముక్ల, తిమ్మాపూర్, మగ్దుంపూర్, దొంతి, చండి, నవాబ్‌పేట, లింగోజిగూడ, కొత్తపేట, దేవమ్మగూడ, మల్లుపల్లి, చెన్నాపూర్, బిజిలీపూర్, గూడురు, బొజ్య తండా, ఏదుల్లాపూర్, ఉసిరికపల్లి గ్రామాలలోని సీసీరోడ్ల అభివృద్ధికి రూ. 46లక్షల నిధులు విడుదల చేశారని, గ్రామస్థులందరి తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు ఆయన పేర్కొన్నారు.

## అబ్సొల్యూట్ కంపెనీపై అధికారులు చర్యలు తీసుకోవాలి

### గ్రామస్థుల డిమాండ్

**ప్రజాపక్షం/శివ్వంపేట :** మండలంలోని నవాబ్‌పేట పంచాయతీలోని అబ్సొల్యూట్ కంపెనీపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేశారు. శుక్రవారం వారు మాట్లాడుతూ అబ్సొల్యూట్ కంపెనీలో నుంచి బయటకు అండర్‌గ్రౌండ్ ద్వారా గ్రామ చెరువులోకి వచ్చే వాగులోకి రహస్యంగా పైపులైనట్లు వేసి భూగర్భం నుంచి కాలుష్యజలాలు వదలడంతో పశువులకు, మనుషులకు ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని వారు అన్నారు. కంపెనీని పీసీబీ అధికారులు సందర్శించి పరిశీలించాలని, వెంటనే చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నల్ల హరిగౌడ్, రవి గౌడ్, సురేందర్‌రెడ్డి, మల్లారెడ్డి, యాదగిరి, నర్సింహారావు, ముస్తఫా, భానుప్రకాశ్, తదితరులు ఉన్నారు.

## అంటువ్యాధులు ప్రబలకుండా అప్రమత్తం



**ప్రజాపక్షం/మెదక్ :** వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రబలకుండా పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండి పరిశుభ్రత పాటించాలని మెదక్ మున్సిపల్ చైర్మన్ రాధిక భూపతి రాజు సూచించారు. శుక్రవారం 26 వార్డులో చైర్ పర్సన్ రాధిక భూపతి రాజు, కౌన్సిలర్ దీపక్ కుమార్, నాయకులు ఉమర్, శేఖర్ లతో కలిసి శానిటేషన్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లోతట్టు ప్రాంతాల ప్రజలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, ముఖ్యంగా రాంనగర్ ప్రాంత ప్రజలు ఆరోగ్య పరిరక్షణపై దృష్టి సారించాలని అన్నారు . వర్షా ల సమయంలో విద్యుత్ స్తంభాల సమీపంలో ఉం దరాదని హెచ్చరించారు. పట్టణంలోని 32 వార్డుల్లో ము న్సిపల్ అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపడుతున్నార ని తెలిపారు. తడి, పొడి చెత్తను వేర్వేరుగా అందించలని , పాత భవనాల్లో నివసించే వారు అప్రమత్తంగా ఉం డాలని సూచించారు. దోమల నివారణకు నిల్వ నీటిలో కిరోసిన్ బాల్స్ వేస్తున్నామని, ప్రజల నుంచి ఫిర్యాదుల ను వె ంటనే పరిష్కరిస్తామని మున్సిపల్ చైర్మన్ పేర్కొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలకు కాలం చెల్లిన బెల్లం పొడి సరఫరా?

**ప్రజాపక్షం/ముత్తారం :**పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలకు సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉంచిన సాయిష్యూర్ బెల్లం పొడి ప్యాకెట్లలో గడువు ముగిసిన ప్యాకెట్లు ఉన్నాయి.ముత్తారం మండల కేంద్రంలోని ఎంఈఓ కార్యాలయంలో నిల్వ ఉంచిన వస్తువులలో కాలం చెల్లిన బెల్లం పొడి ప్యాకెట్లు అటువైపు వెళ్లిన ప్రజాపక్షం విలేఖరి కెమెరాకి చిక్కింది.ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పంపిణీ చేయాల్సిన ఈ సరుకులను ఒకవేళ పిల్లలకు అందించి ఉంటే వారి ఆరోగ్యం క్షీణించి, ఏమైనా ప్రమాదం జరిగితే బాధ్యులు ఎవరు.?పాఠశాల విద్యార్థుల ఆరోగ్యంపై అధికారులు నిర్లక్ష్యంగా ఉన్నట్లు తెలుస్తోంది.ఇకపై ఇలాంటి కాలం చెల్లిన,నాణ్యత లేని వస్తువులు రాకుండా ముందస్తు తనిఖీలు చేపట్టాలని విద్యార్థుల తల్లిదండ్రులు ఉన్నతాధికారులను కోరుతున్నారు.

మండల విద్యాధికారిని వివరణ కోరగా : ఈ విషయంపై ముత్తారం మండల విద్యాధికారి హరిప్రసాద్‌ను వివరణ కోరగా.. సద్గురు సాయి సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కోసం ఈ బెల్లం పొడి ప్యాకెట్లను ఉచితంగా సరఫరా చేశారని తెలిపారు. కార్యాలయానికి వచ్చిన స్టాక్‌ను పూర్తిగా పరిశీలించిన తర్వాతే, ఎలాంటి లోపాలు లేవని నిర్ధారించుకున్నాకే పాఠశాలలకు పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు.

## నూతన ఆర్‌టిసి బస్సు సర్వీస్ ప్రారంభం



ఎంపీఓ శ్రీనివాసరెడ్డి

**ప్రజాపక్షం/మనోహరాబాద్ :** మనోహరాబాద్ మండలంలోని కోనాయిపల్లి పిటి గ్రామంలో విద్యార్థులు పై చదువుల కోసం మేడ్చల్, కొంపల్లి, సికింద్రాబాద్ వంటి ప్రాంతాలకు వెళ్లేందుకు రవాణా సౌకర్యం సరిగా లేనందున స్థానిక నాయకులతో కలిసి మేడ్చల్ డిపో మేనేజర్ తో మాట్లాడి బస్సు సౌకర్యం కల్పించినట్లు ఎంపీఓ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మండలంలోని కోనాయిపల్లి గ్రామం నుండి వయా మేడ్చల్ టూ సికింద్రాబాద్ వరకు ఆర్టీసీ బస్సు సర్వీసును ఎంపీఓ శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ కళ్యాణ్ ముదిరాజ్ లు పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు, విద్యార్థులతో కలిసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజలందరూ ఆర్టీసీ బస్సు రవాణా సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ ఎంపీపీ విఠల్ రెడ్డి, నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరంపై అవగాహన లేని ఎమ్మెల్యే విజయ రమణారావు

**ప్రజాపక్షం / మానకొండూర్ :** కాళేశ్వరం ప్రాజెక్టుపై అవగాహన లేని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు అతిగతీ లేని మాటలు మాట్లాడుతున్నారని నోరు అదుపులో పెట్టుకోవాలని కరీంనగర్ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు జి.వి.రామకృష్ణారావు హెచ్చరించారు. శుక్రవారం మానకొండూర్ మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో జివిఆర్ మాట్లాడుతూ హరీశ్ రావుపై పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు చేసిన వాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. కాళేశ్వరం ప్రాజెక్టు అంటే మీ ఇంటి దగ్గర ఒక బావి తవ్వడం కాదని ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల సాగునీటి ప్రాజెక్టుల్లో ఒకటన్నారు. 1531 కి.మీ గ్రావిటీ కాలువలు, 20 పంప్ హౌజ్‌లు, 20 రిజర్వాయర్లు, 1832 కి.మీ నీటి సరఫరా వ్యవస్థ, 240 టిఎంసీల నీటి సామర్థ్యంతోపాటు 240 కి.మీ టన్నెల్స్ ఉన్నాయని అన్నారు. మేడిగడ్డి, సుందిల్ల, అన్నారం, ఎల్లంపల్లి, మిడ్ మానేరు, లోయర్ మానేరు డ్యాం, అప్పర్ మానేరు, అనంతగిరి, రంగనాయకసాగర్, మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్, సింగూర్, నిజాంసాగర్ నుంచి ఎస్ఆర్ఎస్‌పి వరకు అనుసంధానం కల్పించబడిన గొప్ప ప్రాజెక్ట్ కాళేశ్వరమని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ ప్రయోజనాల కోసం కాళేశ్వరం ప్రాజెక్టును ఉద్దేశపూర్వకంగా చెడ్డపేరు తీసుకురావాలని ప్రయత్నిస్తోందన్నారు. అవకతవకలు జరిగాయని ఆరోపించే ముందు మీ ప్రభుత్వం నియమించిన ఘోష్ కమీషన్ నివేదికపై హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను పూర్తిగా చదివి మాట్లాడాలని చురకలంటించారు. రెండు పిల్లర్లకు మరమ్మత్తులు చేయించడం చేతగాని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. కేటీఆర్, హరీశ్ రావులు బిఆర్ఎస్ పార్టీకి రెండు కళ్లలాంటివారని మహాభారతంలో శ్రీకృష్ణార్జునుల్లా పార్టీని పార్టీ క్యాడర్‌ను బలోపేతం చేస్తూ ప్రజలపక్షాన పోరాడుతున్నారని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి 72 సార్లు ఢిల్లీకెళ్లి 72 రూపాయలు కూడా తీసుకురాలేదని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా విజయరమణారావు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని లేనిపక్షంలో తగిన గుణపాఠం చెప్పక తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో మాజీ జడ్పిటిసి పార్టీ మండల అధ్యక్షుడు తాళ్లపల్లి శేఖర్ గౌడ్, శాతరాజు యాదగిరి, రామంచ గోపాల్ రెడ్డి, అడప శ్రీనివాస్, గుర్రం కిరణ్ గౌడ్ , పిండి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియలో బూత్ లెవెల్ ఏజెంట్లు కీలకం

### నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాజిరెడ్డి

**ప్రజాపక్షం/వెల్దుర్తి :** ఎస్ఐఆర్ ప్రక్రియలో బూత్ లెవెల్ ఏజెంట్లే కీలకమని నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి అన్నారు. వెల్దుర్తి మండల కేంద్రం లోని శ్రీ బాలాజీ గార్డెన్స్‌లో నిర్వహించిన ఎస్ఐఆర్ మండల సమీక్ష సమావేశంలో మండల బీఎల్ఏలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎస్ఐఆర్ ప్రక్రియలో బూత్ లెవెల్ ఏజెంట్లు (బిఎల్ఏలు) క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా పనిచేసేలా బీఎల్ఏ ఇంచార్జ్‌లు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఓటరు పేరు ఓటరు జాబితాలో నమోదయ్యేలా, అలాగే ఎలాంటి అర్హులైన ఓటరు పేరు తొలగిపోకుండా బిఎల్ఏల పనితీరును ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ వారికి అవసరమైన మార్గదర్శకాలు అందించాలని తెలిపారు. ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని, ప్రతి బూత్ పరిధిలో ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి అర్హులైన ప్రతి ఓటరికి న్యాయం జరిగేలా అప్రమత్తంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. అనంతరం పార్టీ బలోపేతం, బూత్ స్థాయి సంస్థాగత నిర్మాణం, సభ్యత్వ నమోదు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, రాబోయే కార్యక్రమాల నిర్వహణపై నాయకులు, కార్యకర్తలతో సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు. అనంతరం వెల్దుర్తి మండలంలోని పలువురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (CMRF) ద్వారా మంజూరైన 13 చెక్కులను మొత్తం 4,91,000 విలువతో అందజేశారు. అనంతరం షంషీరెడ్డిపల్లి తండాలో నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో వెల్దుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ రెడ్డి నరేందర్ రెడ్డి నరసింహారెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు, బీఎల్ఏలు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిపై ప్రత్యేక పర్యవేక్షణ



**ప్రజాపక్షం/పెద్ద శంకరంపేట్ :** మండలంలోని మహాత్మ జ్యోతిరావు పూలే తెలంగాణ బీసీ గురుకుల పాఠశాలలో కొంతమంది విద్యార్థులు అస్వస్థతకు గురైన ఘటనపై జిల్లా యంత్రాంగం అప్రమత్తమైంది. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల స్పషల్ అధికారి, జిల్లా సివిల్ సప్లై డీఎం ఎన్ జగదీష్ కుమార్ పాఠశాలను సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిపై వైద్యాధికారులు, గురుకుల పాఠశాల సిబ్బందితో కలిసి వివరాలు తెలుసుకున్నారు. అస్వస్థతకు గురైన విద్యార్థులకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించి, ప్రతి విద్యార్థికి మెరుగైన చికిత్స అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పాఠశాలలో ఆహార నాణ్యత, తాగునీటి పరిశుభ్రత, వంటశాల నిర్వహణ తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్యంపై జిల్లా యంత్రాంగం నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తోందని, తల్లిదండ్రులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మండల స్పెషల్ అధికారి ఎన్ జగదీష్ కుమార్ తెలిపారు.

## భాష్యం స్కూల్‌లో ఫీజుల దోపిడీ



విద్యార్థి నాయకులు మెదక్ జిల్లా వెల్దుర్తి

**ప్రజాపక్షం/వెల్దుర్తి :** మండల కేంద్రంలో భాష్యం విద్యా మందిర్ స్కూల్లో తల్లిదండ్రులు ఆందోళన చేశారు స్కూల్లో బుక్స్, ఫీజులు అధికంగా ఉన్నాయని వాటికి వెంటనే తగ్గించాలని వారు డిమాండ్ చేశారు. ఈ ఆందోళన కార్యక్రమానికి ఏబీవీపీ నాయకులు సంఘీభావం తెలిపారు. ఏబీవీపీ మెదక్ జిల్లా ఇంచార్జ్ ప్రశాంత్ మాట్లాడుతూ వెల్దుర్తి భాష్యం స్కూల్లో అధిక ఫీజులు వసూల్ చేస్తున్నారని మరియు బుక్స్ కు అధిక ధరలు వేస్తున్నారని ఈ స్కూల్ పై జిల్లా కలెక్టర్ మరియు జిల్లా విద్యాశాఖ అధికారి దృష్టి సారించి ఈ స్కూల్ అనుమతులను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనియెడల ఏబీవీ పక్షాన ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని వారు తెలిపారు. వెల్దుర్తి మండల విద్యాధికారికి ఏబీవీపీ నాయకులు భాష్యం స్కూల్ పై ఫిర్యాదు చేశారు. స్పందించిన సాంబయ్య స్కూలు సందర్శించి స్కూల్లోని బుక్స్ రూముకు తాళం వేశారు. విద్యాధికారి సాంబయ్య మాట్లాడుతూ, స్కూల్ పై వచ్చిన ఫిర్యాదును పై అధికారులకు నివేదిక పంపిస్తానని పై అధికారుల అనుమతితో తదుపరి చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఏడుపాయల హుండీ ఆదాయం 65.89 లక్షలు

**ప్రజాపక్షం/పాపన్నపేట :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వన దుర్గా భవాని దేవస్థానం హుండీ ఆదాయం 65 లక్షల 89 వేల 200 రూపాయల ఆదాయం వచ్చినట్లు దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ రంగారావు, కార్యనిర్వహణాధికారి శ్రీ మఠం వీరేశం వెల్లడించారు. శుక్రవారం ఏడుపాయల్లోని గోకుల్ షెడ్ లో వారి పర్యవేక్షణలో హుండీ లెక్కింపు జరిగింది. మెదక్ ఇండియన్ బ్యాంక్ సిబ్బంది, శ్రీ వెంకట అన్నమాచార్య సేవా ట్రస్ట్ సభ్యులు హుండీ లెక్కింపు నిర్వహించారు. 77 రోజులకు సంబంధించిన హుండీ లెక్కించగా హుండీ ఆదాయం 65 లక్షల 89 వేల 200 రూపాయలు ఆదాయం వచ్చింది. 000.038.000 గ్రాముల మిశ్రమ బంగారం, 001.230.000 మిశ్రమ వెండి వచ్చినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది, అచ్చనపల్లి శ్రీనివాస్, ప్రతాప్ రెడ్డి, యాదగిరి, రమేష్, పోలీస్ పాల్గొన్నా రు.

# నేడు మండలంలో ఎమ్మెల్యే సంజయ్ పర్యటన

ప్రజాపక్షం /మల్లాపూర్ : మండలంలోని 13 గ్రామాలలో స్థానిక ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ శనివారం పర్యటించనున్నారని మండల బి.ఆర్.ఎస్ నాయకులు అన్నారు. మల్లాపూర్,ముత్యంపేట రాఘవపేట మొగిలిపేట ఓబులాపూర్ తండా, వాల్గొండ, గొర్రెపల్లి వేంపల్లి వెంకటరావుపేట రేగుంట,సాతారం గుండంపల్లి చిట్టాపూర్ కు గ్రామాలలో పర్యటించి లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులను స్వయంగా అందించనున్నారని మండల బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని మండల నాయకులు కోరారు.

## పండగ వాతావరణంలో

## ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశాలు.

ప్రజాపక్షం / సారంగాపూర్ : జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం పోతారం గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి వనిత సాయిలు, మామిడి సూరమ్మ నర్సయ్య, పందిరి సుజాత పోచయ్య, లక్ష్మి మల్లేశం, సారంగాపూర్‌కు చెందిన చిట్యాల లక్ష్మి మల్లయ్య, వడ్డెర కాలనీకి చెందిన వల్లెపు రేఖ లక్ష్మి రాజం, లచ్చక్కపేట కు చెందిన తోట లావణ్య రాజేందర్‌లకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల శుక్రవారం గృహ ప్రవేశం జరిగాయి. ఇట్టి కార్యక్రమానికి జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ విచ్చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో అత్యధిక ఇందిరమ్మ ఇళ్లు జగిత్యాలకు మంజూరు అయినట్లు తెలిపారు. అర్హులందరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని అన్నారు. గ్రామ గ్రామానా పండుగ వాతావరణంలో ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశాలు జరుగుతున్నాయని తెలిపారు. ప్రతి ఏడాది 2వేల చొప్పున ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని అన్నారు.అలాగే రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కేంద్రీయ విద్యాలయానికి చల్‌గల్ లో 5ఎకరాల స్థలం కేటాయించారని, మంత్రులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలకు జగిత్యాల జిల్లా ప్రజల తరుపున ధన్య వాదాలు తెలిపారు. ఈ కార్యకమంలో ఎంపివో సలీం, సర్పంచులు అరుణ శేఖర్, జ్యోతి శ్రీనివాస్, మాదవి బాపిరాజు, శంకర్ రెడ్డి, శేఖర్, రాధ రాజు, అశ్విని రమేష్, ఉప సర్పంచ్ లావణ్య మల్లేష్, జలపతి నారాయణ రావు, ఆనంద్, మాజీ ఎంపిటిసి రవీందర్ రావు, సుధాకర్ రావు, నరసింహరెడ్డి, ఉప సర్పంచ్ ప్రభాకర్, మండల వార్డు సభ్యుల ఫోరం నాంపల్లి, నాయకులు గంగారెడ్డి, హరీష్, రామానుజం, శ్రీనివాస్, రాజు, ఉపేందర్ నాయకులు తదితరులు ఉన్నారు.

# ఉపాధి హామీ పథకంపై సామాజిక తనిఖీ ప్రజావేదిక

ప్రజాపక్షం/వీర్నపల్లి: మండల కేంద్రంలోని రైతు వేదికలో ఉపాధి హామీ పథకం పై సామాజిక తనిఖీ ప్రజావేదిక ను శుక్రవారం జిల్లా అధికారుల సమక్షంలో నిర్వహించారు. 2025–26 ఆర్థిక సంవత్సరంలో మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో చేపట్టిన ఉపాధి హామీ పనులను పరిశీలించిన సామాజిక తనిఖీ బృందం సభ్యులు అట్టి వివరాలను ప్రజావేదికలో వెల్లడించారు. అనంతరం జిల్లా గ్రామీణాభివృద్ది అధికారి కె లక్ష్మీ నారాయణ ఉపాధి హామీ పనుల పై పలు నిర్ణయాలు తీసుకున్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ రాములు నాయక్, విజిలెన్స్ అధికారి రామారావు, ఎంపీడీఓ శ్రీలేఖ, గ్రామ సర్పంచులు, సంబంధిత అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# చదువు కోసం ప్రతిరోజూ మూడు కిలోమీటర్ల నడక..!

### వినతిపత్రాలు ఇచ్చినా స్పందించని ఎమ్మెల్యే, కలెక్టర్, జగిత్యాల డిపో మేనేజర్

ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ : సమయానికి రాని బస్సుతో విద్యార్థుల ఇబ్బందులు, వినతులు ఇచ్చినా స్పందించని అధికారులు, ప్రజాప్రతినిధులు జగిత్యాల మండలంలోని హబ్సీపూర్ గ్రామ విద్యార్థులు, ఉద్యోగులు, సాధారణ ప్రయాణికులు రవాణా సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మూడు నుంచి నాలుగు సంవత్సరాల నుంచి గ్రామానికి సమయానికి ఆర్టీసీ బస్సు రాకపోవడంతో విద్యార్థులు ప్రతిరోజూ సుమారు మూడు కిలోమీటర్లు నడుచుకుంటూ ధర్మపురి జగిత్యాల ప్రధాన రహదారికి తక్కలపెల్లి నుంచి బస్సు ఎక్కాల్సిన పరిస్థితి నెలకొంది. విద్యార్థులు మండుటెండల్లోనూ, వర్షాకాలంలోనూ కాలినడకన ప్రయాణించడం వల్ల చదువుపై ప్రభావం పడుతోందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు సమయానికి చేరుకోలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చాలా సంవత్సరాల నుంచి ఈ సమస్యను పరిష్కరించాలని గ్రామస్థులు స్థానిక ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, జగిత్యాల ఆర్టీసీ డిపో మేనేజర్ దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి శాశ్వత పరిష్కారం లభించలేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.



హబ్సీపూర్ గ్రామానికి నిర్దిష్ట సమయాల్లో ఆర్టీసీ బస్సులు నడపాలి : విద్యార్థుల ఇబ్బందులను అధికారులు ఎప్పుడు గుర్తిస్తారు, ప్రజాప్రతినిధులు ఇచ్చిన హామీలు ఎప్పుడు అమలవుతాయి, చదువు కోసం నడక తప్పని పరిస్థితి నుంచి హబ్సీపూర్ విద్యార్థులకు ఎప్పుడు విముక్తి లభిస్తుంది అని హబ్సీపూర్ గ్రామస్థులు అధికారులను ప్రజాప్రతినిధులను పరోక్షంగా ప్రశ్నిస్తున్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు, విద్యార్థుల పాఠశాల, కళాశాల సమయాలకు అనుగుణంగా ప్రత్యేక సర్వీసులు అందుబాటులో ఉండే విధంగా రవాణా సౌకర్యాన్ని మెరుగుపరచాలని హబ్సీపూర్ గ్రామ ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఇది కేవలం రవాణా సమస్య మాత్రమే కాదు, గ్రామీణ విద్యార్థుల విద్యా హక్కుకు సంబంధించిన అంశమని హబ్సీపూర్ గ్రామ విద్యావంతులు పేర్కొంటున్నారు.

# చర్మవ్యాధుల నివారణకు ఉచిత టీకాలు

ప్రజాపక్షం/గొల్లపల్లి : పశువుల్లో సంక్రమించే వ్యాధుల్లో అధిక శాతం ముందస్తు జాగ్రత్తలతో నివారించవచ్చనే.జీవాలకు వ్యాధి రాకముందే టీకాలు మందులను వైద్యుల సలహా మేరకు వాడడం వల్ల అనేక రకాల రోగాల నుంచి పశువులు అధిగమించేలా పాడి రైతులు చూడవచ్చునని మండల పశు వైద్యాధికారి రవీందర్ అన్నారు .జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని లక్ష్మీ పూర్ గ్రామంలో ఎద్దులు ,ఆవులు,లేగ దూడలకు లంపి చర్మవ్యాధి (ముద్ద చర్మవ్యాధి ) రాకుండా ముందస్తు లంపీ చర్మ వ్యాధి నివారణ టీకాలు కార్యక్రమాన్ని నిర్వహించారు.గ్రామంలో 96 పశువులకు ఉచిత టీకాలు వేశామని తెలిపారు.ఈ సందర్భంగా పశు వైద్యాధికారి రవీందర్ లంపీ చర్మవ్యాధి లక్షణాలు నివారణ చర్యలపై రైతులకు అవగాహన కల్పించారు.ఈ వ్యాధి సోకిన పశువులకు తీవ్రమైన జ్వరం రావడంతో పాటు పాల ఉత్పత్తి గణనీయంగా తగ్గిపోతుందని అలాగే చర్మంపై నోటిలో బొబ్బలు ఏర్పడి పుండుగా మారడం వల్ల పశువులు మేత నీరు తీసుకోకుండా బలహీనపడి మృత్యువాత పడే,ప్రమాదం ఉంటుందని తెలిపారు .మూడు నెలలు దాటిన దూడలు పెద్ద పశువులకు ఏడాదికి ఒకసారి తప్పనిసరిగా లంపి చర్మ వ్యాధి నిరోధక టీకా వేయించాలని రైతులకు సూచించారు .ఈ టీకాల కార్యక్రమ ఈనెల 14 వరకు మండలంలోని గ్రామాల్లో కొనసాగుతుందని ,తర్వాత గొర్రెలు,మేకలలో పి పి ఆర్ వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం అన్ని గ్రామాల్లో ఉంటుంది కావున రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారి రవీందర్,పశు వైద్య సిబ్బంది గంగాధర్ ,రవీందర్,నర్సయ్య,రమేష్ తో పాటు రైతులు పాల్గొన్నారు.



# ఎల్ ఆర్ ఎస్ రాయితీని సద్వినియోగం చేసుకోవాలి

### దరఖాస్తుదారులకు ఫోన్, ఎస్ ఎం ఎస్ ద్వారా సమాచారం ఇవ్వాలి
### మున్సిపల్, ఎంపీడీఓ కార్యాలయాల్లో హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేయాలి
### జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్




ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల : రాష్ట్ర ప్రభుత్వం ఎల్ ఆర్ ఎస్ కింద కల్పించిన రాయితీని దరఖాస్తుదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులు, వాటి పురోగతి, రాయితీ తదితర అంశాలపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నీటి పారుదల శాఖ, రెవెన్యూ శాఖ, మున్సిపల్, మండల పంచాయతీ అధికారులతో శుక్రవారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఎల్ ఆర్ ఎస్ –2020 కింద దరఖాస్తుదారులకు ప్రభుత్వానికి చెల్లించాల్సిన ఫీజు లో 25 శాతం రాయితీ కల్పించిందని వెల్లడించారు. ఈ నెల 31వ తేదీ వరకు రాయితీ పొందేందుకు అవకాశం ఉందని స్పష్టం చేశారు. ఎల్ ఆర్ ఎస్ కింద జిల్లాలో మొత్తం 43,150 దరఖాస్తులు వచ్చాయని వెల్లడించారు. వీటిలో 5,708 దరఖాస్తుదారులు ఫీజు చెల్లించి.. ప్రక్రియ పూర్తి చేసుకున్నారని తెలిపారు. 3, 316 దరఖాస్తులు వివిధ కారణాలతో తిరస్కరణకు గురయ్యాయని తెలిపారు. 6, 051 దరఖాస్తులు అధికారుల పరిశీలనలో ఉన్నాయని తెలిపారు. జిల్లాలో 28,075 మంది దరఖాస్తులు రాయితీకి అర్హత సాధించి ఉన్నాయని, వాటికి నిర్ణిత ఫీజు చెల్లిస్తే క్రమబద్ధీకరణ ఉత్తర్వులు జారీ చేయాలని వివరించారు. దరఖాస్తుల స్క్రూటినీ ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. భూములు నీటి వనరుల బఫర్ జోన్ , నాలా, చెరువులు, హెరిటేజ్ బిల్డింగ్ లు, ప్రభుత్వ భూముల క్రమబద్ధీకరణకు వచ్చిన దరఖాస్తులను తిరస్కరించాలని ఆదేశించారు.

హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేయాలి: జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు, మండల పరిషత్ కార్యాలయాల్లో హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రాయితీ, దరఖాస్తు విధానం, పూర్తి వివరాలతో ఫ్లెక్సీ ఏర్పాటు చేయాలని, అక్కడ ఒక సహాయకుడు కూడా అందుబాటులో ఉండాలని సూచించారు. ఎల్ ఆర్ ఎస్ కింద దరఖాస్తు చేసుకొని అర్హత ఉన్న వారికి ఎస్ ఎం ఎస్, ఫోన్ ద్వారా సమాచారం చేరవేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఈ సమావేశంలో సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, లోకేష్, జిల్లా నీటి పారుదల శాఖ అధికారి, డీటీసీపీఓ అన్సారీ, తదితరులు పాల్గొన్నారు.

# 24 గంటలలో చోరీ నిందితుడి పట్టివేత

ప్రజాపక్షం/ధర్మపురి : ధర్మపురి పట్టణంలో బుధవారం రాత్రి జరిగిన చోరీ ఘటనను పోలీసులు 24 గంటలలో చేదించారు. దొంగతనానికి పాల్పడ్డ నిందితుడితోపాటు చోరీకి గురైన బంగారం, వెండి, నగదు, ద్విచక్రవాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎస్సై గురుక మహేష్ కథనం మేరకు ధర్మపురి పట్టణంలోని రాపర్తి నారా యణ ఇంట్లో బుధవారం గుర్తుతెలియని దుండగులు చొరబడి బీరువాలో వుంచిన 2 తులాల బంగారం ఆభరణాలు,14 తులాల వెండి అపహరణకు గురి కాగా బాధిత కుటుంబ యజమానురాలు లత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల ప్రకారం డిఎస్పీ పురుషోత్తం రెడ్డి పర్యవేక్షణలో సీఐ రాం నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో ఎస్సై జి.మహేష్ కేసును ప్రతిష్ఠాత్మకంగా చేపట్టి సాంకేతిక ఆధారాలు,సీసీ టీవీ ఫుటేజీల సమాచారంతో తీవ్రంగా శ్రమించి కేసును 24 గంటల్లోనే చేదించి చోరీ అయిన సొత్తును పూర్తిగా రికవరీ చేశారు.కేసును వేగవంతం చేసి చోరీ నిందితుడు (మైనర్)ని పట్టుకుని,చోరీ సొమ్మును పూర్తిగా రికవరీ చేసిన సీఐ రాం నర్సింహారెడ్డి,ఎస్సై జి.మహేష్ ,సిబ్బందిని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు.

# మోడల్ స్కూల్ గర్ల్స్ హాస్టల్‌ను తనిఖీ చేసిన తహసీల్దార్ వరప్రసాద్

ప్రజాపక్షం /ఇబ్రహీంపట్నం : జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ గర్ల్స్ హాస్టల్‌ను తహసీల్దార్ బి.ఎస్.ఎస్. వరప్రసాద్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా హాస్టల్‌లో విద్యార్థినులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం (మిడ్‌డే మీల్స్) నాణ్యత, వంటశాల పరిశుభ్రత, ఆహార పదార్థాల నిల్వ విధానం, తాగునీటి సౌకర్యాలను పరిశీలించారు.విద్యార్థినులకు నాణ్యమైన,పరిశుభ్రమైన ఆహారం అందేలా చర్యలు తీసుకోవాలని హాస్టల్ సిబ్బందికి సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం భోజనం అందించాలని, పరిశుభ్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని ఆదేశించారు. విద్యార్థినుల ఆరోగ్యం, సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ హాస్టల్ నిర్వహణలో అన్ని నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని నిర్వాహకులకు సూచించారు. అనంతరం తహసీల్దార్ విద్యార్థినిలకు దుప్పట్లను అందజేసి విద్యార్థినిలతో కలిసి సహ భక్తి భోజనం చేశారు.

# మహిళా సంఘ భవన నిర్మాణ పనుల ప్రారంభం

ప్రజాపక్షం /పెగడపల్లి : మండల పరిధిలోని రాంబద్రునిపల్లి గ్రామంలో మహిళల చిరకాల కాంక్ష నెరవేరబోతోంది. గ్రామంలో నూ తనంగా నిర్మించ తలపెట్టిన మహిళా సంఘ భవన నిర్మాణ పనులకు శుక్రవారం గ్రామ సర్పంచ్ కాశవేని కుమార్, అధికారులు కలిసి భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలోని మహిళా సంఘాల బలోపేతానికి, వారు సమావేశాలు నిర్వహించుకోవడానికి ఈ భవనం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. భవన నిర్మాణాన్ని నిర్ణీత కాలంలో పూర్తి చేసి మహిళలకు అందుబాటులోకి తీసుకువస్తామని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్‌తో పాటు ఉప సర్పంచ్ ఎద్దు క్రిష్ణ, పంచాయతీ కార్యదర్శి రమేష్,వార్డు సభ్యులు,గ్రామ మహిళా సంఘాల ప్రతినిధులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పాఠశాలలో నూతన వసతుల పనులకు శంకుస్థాపన

ప్రజాపక్షం /పెగడపల్లి : మండల పరిధిలోని నామాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల వసతుల మెరుగుదలకు శుక్రవారం నాడు కీలక అడుగు పడింది.పాఠశాల ఆవరణలో నూతనంగా నిర్మించ తలపెట్టిన వంట గది మరియు మరుగుదొడ్ల నిర్మాణ పనులకు స్థానిక ప్రజాప్రతినిధులు,అధికారులు కలిసి ఘనంగా ముగ్గు పోసి భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ చిర్ర రజితరమణాకర్ మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే ధ్యేయంగా ఈ నిర్మాణ పనులను చేపట్టినట్లు తెలిపారు.మధ్యాహ్న భోజన పరిశ్రుకుణ అధునిక టాయిలెట్లను త్వరలోనే అందుబాటులోకి తీసుకువస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో లెంకల రజితగంగరాజు, జాగిరి సంతోష్, రామడుగు వెంకటేష్, పంచాయతీ కార్యదర్శి వెంకట రమణ,దీకొండ అజయ్ కుమార్, పాఠశాల ఉపాధ్యాయ బృందం, పంచాయతీ సిబ్బంది,గ్రామస్తులు,పాల్గొన్నారు.